TELTEL/2023/88710


# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

www.telanganamuchatlu.in




వరంగల్ | సంపుటి: 2 | సంచిక: 184 | సోమవారం 25–11–2024 | పేజీలు: 06 | వెల: 5 | www.telanganamuchatlu.in



## ఈ నెల 29 న ఘనంగా

# దీక్షా దివస్

### 33 జిల్లాల్లో దీక్ష దివస్ కార్యక్రమం

డిసెంబర్ 9న మేడ్చల్లో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

రేవంత్ కాంగ్రెస్ కబంధ హస్తాల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకుందాం

మీడియా సమావేశంలో స్పష్టం చేసిన కేటీఆర్

**తెలంగాణ ముచ్చట్లు, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ఏప్రిల్ 27, 2001 నాడు గులాబీ జెండాను ఎగర వేసిన నాయకులు కేసీఆర్ అని కేటీఆర్ చెప్పారు. తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని మలుపు తిప్పి 60 ఏళ్ల తెలంగాణ ఉద్యను చరిత్ర పై కేసీఆర్ చెరిగిపోని సంతకం చేసిన మహానాయకుడు అని కొనియాడా రు.మహోజ్వల ఉద్యమానికి మలుపు తిప్పిన రోజు 2009, నవంబర్ 29న కేసీఆర్ నిరాహార దీక్ష మహోజ్వల ఉద్యమాన్ని మలుపుతిప్పిన రోజు అని కేటీఆర్ చెప్పారు. నవంబర్ 29, 2009 స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజుగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే శుభదినము న్నారు. మూడు కోట్ల తెంగాణ ప్రజలు ముక్త కలంతో మా తెలంగాణ మాకు కావాలనినిన దించారు. కేసీఆర్ సచ్చుడో తెలంగాణ తెచ్చుడో అని తెగువను ప్రదర్శించిన నా యకుడికి అండగా నిలబడ్డారు. అందర్నీ మెప్పించి ఒప్పించి, దేశ రాజకీయ వ్యవస్థను, రాష్ట్రంలో ఉండే రాజ కీయ వ్యవస్థను కులమతాలకు అతీతంగా క లిపింది దీక్షా దివస్ అని కేటీఆర్ గుర్తు చేశారు. ఈ నెల 29 న 33 జిల్లా పార్టీ కార్యాలయాల్లో పెద్ద ఎత్తున దీక్షా దివస్ నిర్వహించనున్నట్లు కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ నాయకత్వం ఉదు మంలో కానీ, పరిపాలనలో కానీ చెరగని ముద్ర వేసిందన్నారు. రెండు జాతీయ పార్టీలకు బుద్ధి చెప్పే విధంగా కదం తొక్కుతామన్నారు. 29సి దీక్షా దివస్ తో పార్టీ శ్రేణులు

మిగతా 2లో

## ప్రజాపాలనను ప్రతిబింబించేలా

# 9 రోజుల వేడుకలు

- అభివృద్ధి సంక్షేమమే విజయోత్సవాల లక్ష్యం
- వరుసగా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

**తెలంగాణ ముచ్చట్లు, స్టేట్ బ్యూరో:**

ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు జరిగే వేడుకల ఏర్పాట్లలో రాష్ట్ర ప్రభుత్వం నిమగ్నమైంది. డిసెంబర్ ఒకటో తేదీ నుంచి 9వ తేదీ వరకు జరిగే ఈ వేడుకల్లో అభి వృద్ధితో పాటు ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు శాఖలవారీగా ఒకటో తేదీ నుంచి వరుసగా నిర్వహించే కార్యక్రమాల ప్రణాళికను అధికారులు సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో కొత్త ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ భవనాలకు భూమిపూజ నిర్వహిస్తారు. ఇప్పటికే 28 నియోజకవర్గాల్లో ఈ భవనాల పనులు మొదల య్యాయి. మరో 26 నియోజకవర్గాల పరిధిలో ఇం టిగ్రేటేడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రభుత్వం ఇటీవలే మంజూరు చేసింది. ప్రజా పాలన విజయోత్సవాల్లో వీటికి శంకుస్థాపన చేస్తారు. ఒకటో తేదీ నుంచి 7వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో సీఎం కప్ పోటీలు నిర్వ హిస్తారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడా ప్రతిభను వె లుగులోకి తేవడమే లక్ష్యంగా స్పోర్ట్స్ అథారిటీ గ్రామ



స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఈ పోటీలను ని ర్వహిస్తుంది.వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో 16 కొత్త నర్సింగ్ కాలేజీలతో పాటు 28 పారా మెడికల్ కాలేజీలను

మిగతా 2లో

## మాది మాటల ప్రభుత్వం కాదు

# చేతల ప్రభుత్వం

- అధికారం పోయిందని బీఆర్ఎస్ నాయకులు ప్రతిరోజు కాంగ్రెస్‌పై ఏడుస్తున్నారు
- గత బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో నిరుద్యోగులు ఉద్యోగాలు లేక అల్లాడిపోయారు
- ఏడాదిలోనే నిరుద్యోగులకు వేలాది మందికి ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంది ,మంత్రి శ్రీధర్‌బాబు

**తెలంగాణ ముచ్చట్లు, స్టేట్ బ్యూరో:**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక శివారులో పత్తిపాక రిజర్వాయర్ స్థలాన్ని పరిశీలించారు మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధ ర్‌బాబు మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం వచ్చి ఏడాది గడవనే లేదు అంతలోనే అల్లావుద్దీన్ అద్భుత దీపంలా పనిచేయాలని ప్రజల్లో నూరి పోస్తున్నారు బీఆర్ఎస్ పార్టీ నాయకులు అని ఆయన అన్నారు. అధికారం పోయిందని బీఆర్ఎస్ నాయకులు ప్ర తిరోజు కాంగ్రెస్ ప్రభుత్వం పై ఏడుస్తున్నారని, గత బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో నిరుద్యోగులు ఉద్యోగాలు లేక అల్లాడిపోయారన్నారు. ఏడాదిలోనే నిరుద్యోగులకు వేలాది మందికి ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంది అని ఆయన వ్యాఖ్యానిం చారు. మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వ మని, సంక్షేమ పథకాలు ప్రజలకు ఇవ్వద్దని బీఆర్ఎస్ నాయకులు సంకల్ప దీక్ష చేపడతారా అని ఆయన



ప్రశ్నించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రాజెక్టులు, రిజర్వాయర్లు నిర్మించిన

మిగతా 2లో



## 18 డిమాండ్లతో బీసీ రణభేరి మహాసభ

- ఆర్ కృష్ణయ్య

**తెలంగాణ ముచ్చట్లు, స్టేట్ బ్యూరో:**

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య.. 18 డిమాండ్లతో బీసీ రణభేరి మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభకు అన్ని పార్టీల నేతలను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ రంగంలోనూ బీసీలకు రిజ ర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. పార్ల మెంట్ లో బీసీ బిల్లు పెట్టి, చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నా రు. కేంద్రం చేపట్టబోయే జనగణలలో కులగ ణన చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# దేశ యువత ఎన్సీసీలో చేరండి


- పాఠశాల, కాలేజీ రోజులు గుర్తు చేసుకున్న ప్రధాని మోడీ
- నేను కూడా ఎన్ సీసీ సభ్యుడనే అని వాక్య
- జనవరి 12న వివేకానంద జయంతి రోజున
- యువజన ఆలోచనల మహాకుంభం
- దీనికి 'డెవలప్ ఇండియా యంగ్ లీడర్స్ డైలాగ్' అని పేరు అని వాక్య

**తెలంగాణ ముచ్చట్లు నేషనల్ బ్యూరో :**

ప్రధాని మోడీఆదివారం మన్ కీ బాత్ ద్వారా ప్రజ లతో మమేకమ య్యారు. నేషనల్ క్యాడెట్ కార్ప్స్ డే సందర్భంగా ఆయన తన పాఠశాల రోజులను గుర్తు చేసుకున్నా రు. దేశంలోని యువత కూడా ఎన్ సి సి లో చేరాలని ప్రధాని కోరారు. జనవరి 12న వివేకా నంద జయంతి. సందర్భంగా భారత్ మండపంలో యువజన ఆలోచనల మహాకుంభం ఉంటుందని ప్రధాని తెలిపారు. దీనికి 'డెవలప్ ఇండియా యంగ్ లీడర్స్ డైలాగ్' అని పేరు పెట్టినట్లు పేర్కొన్నారు. గయానా విదేశీ పర్యట నను కూడా మోడీ ప్రస్తావిం చారు. ఈ రోజు ఎన్సీసీ దినోత్సవం. ఇది ఎంతో ప్రత్యే కమైన రోజు. ఎన్సీసీ పేరు వినగానే మనందరికీ మన కాలేజీ, అలనాటి జ్ఞా పకాలు గుర్తుకు వస్తుంటాయి. నేను కూడా ఎన్సీసీ క్యాడెట్నే. ఆ సమయంలో నేను పొందిన అనుభవం నాకెంతో అమూల్యమైంది.



పూర్తి విశ్వాసంతో ఈ మాట మీకు చెబుతున్నాను. యువతలో క్రమశిక్షణ, సేవా గుణాన్ని, నాయకత్వ లక్షణాలను మరింత పెంపొందించడంలో దీని పాత్ర కీలకం అని ప్రధాని వ్యాఖ్యానించారు.




## ఐపీఎల్ మెగా వేలం..

- ఎవరు ఎంతకు అమ్ముడయ్యారంటే...!
- సౌదీ అరేబియాలోని జెడ్డాలో ఐపీఎల్ వేలం
- రిషబ్ పంత్ కు రికార్డు ధర (రూ.27 కోట్లు)
- ఆసక్తికర కొనుగోళ్లు జరిపిన సన్ రైజర్స్

**తెలంగాణ ముచ్చట్లు,**

రిషబ్ పంత్- రూ.27 కోట్లు (లక్నో సూపర్ జెయింట్స్)

శ్రేయాస్ అయ్యర్- రూ.26.75 కోట్లు (పంజాబ్ కింగ్స్)

మిగతా 2లో

## సీఎంగా సోరెన్ ప్రమాణ స్వీకారం


# ముహూర్తం ఖరారు..

**జార్ఖండ్,తెలంగాణ ముచ్చట్లు:**

జార్ఖండ్ ముఖ్యమంత్రిగా సోరెన్ మరోసారి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇందు కోసం ఈ నెల 26 ముహూర్తం ఖరారు చేసారు. రాంచీలో జరిగే ప్రమాణ స్వీకారానికి కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీతో పాటుగా పశ్చిమ బెంగాల్ సీఎం మమతా, ఇండియా కూటమి నేతలు హాజరు కానున్నారు.

తాజాగా ఎన్నికల ఫలితాల్లో బీజేపీ కూటమిని ఓడించిన జేఎంఎం కాంగ్రెస్ కూటమి అధికారం నిలబెట్టుకుంది. మంత్రివర్గ కూర్పు పైన సోరెన్ కస రత్తు చేస్తున్నారు.

జార్ఖండ్ ఎన్నికల్లో అధికారం నిలబెట్టుకున్న హేమంత్ సోరెన్ నాలుగో సారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ నెల 26న ప్రమాణ స్వీకారానికి ముహూర్తంగా నిర్ణయం తీ సుకున్నారు. కాంగ్రెస్ తో కలిసి జేఎంఎం కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. గత ప్రభుత్వం లో మంత్రులుగా పని చేసి ఓడిన నలుగురికి తిరిగి కేబినెట్ లో అవకాశం ఇవ్వాలని సోరెన్ నిర్ణయిం చారు. తాజా ఎన్నికల్లో జేఎంఎం 34, బీజేపీ 21, కాంగ్రెస్ 16, ఆర్జేడీ 04 సీపీఐ (ఎంఎల్) (ఎల్) 02,



ఏజేఎస్‌యూపీ 01, ఎల్‌జేపీఆర్‌వీ 01, జేకేఎల్ఎం 01 జేడీయూ 01 స్థానం దక్కించుకున్నాయి. ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తారు మారు చేస్తూ బీజేపీ కూటమిని జేఎంఎం

మిగతా 2లో

# నేటి నుండి పార్లమెంటు సమావేశాలు

ముగిసిన అఖిల పక్ష సమావేశం

వ్యూహ ప్రతి వ్యూహాలతో ప్రతిపక్షలు సిద్ధం.

డిసెంబర్ 20 వరకూ పార్లమెంట్ సమావేశాలు


రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా

నిర్వహిద్దామన్న అఖిల పక్షం

పలు కీలక బిల్లులపై చర్చించాలన్న విపక్ష నేతలు

అదానీ లంచంపై పట్టుపట్టనున్న ఇండియా కూటమి

పార్టీల వ్యూహంతో రెడీగా ఉన్న ఏపీ ఎంపీలు



**తెలంగాణ ముచ్చట్లు, న్యూఢిల్లీ:**

మహారాష్ట్రాలో మహాయతి ప్రభజనం... జార్ఖం డ్లో విజయంతో ఇండియా కూటమి జోరుమీదు న్నాయి. ఈ ఇరు కూటములూ పార్లమెంట్ వేదికగా తమ సత్తా నిరూపించుకునేందుకు సన్నద్ధం అవు తున్నాయి. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభంకా నున్న నేపథ్యంలో ఆదివారం అఖిలపక్ష సమావేశం జరిగింది. కేంద్ర ప్రభుత్వం తరపున పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరన్ రిజిజు ఈ సమావేశం నిర్వహించారు. ఉదయం 11 గంటలకు పార్లమెంట్ అనెక్స్భవనం లో అఖిలపక్ష భేటీ జరిగింది. కేంద్ర మంత్రులు రాజ్నాథ్ సింగ్, అమిత్ షా. కిరెన్ రిజిజు. వివిధ పార్టీల పార్లమెంటరీ పార్టీ నేతలు హాజరయ్యారు. ఏపీ, తెలంగాణ నుంచి తెలుగు దేశం, జనసేన, బీఆర్ఎస్, వైసీపీ పార్లమెంటరీ పార్టీ నేతలు హాజ రయ్యారు.అఖిలపక్ష పార్టీ నేతల భేటీ సందర్భంగా కీలక బిల్లుల ఆమోదానికి సహకారం, రాజ్యాంగం ఏర్పడి 75 ఏళ్లు

మిగతా 2లో

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
TELTEL/2023/88710
తెలుగు దిన పత్రిక
www.telanganamuchatlu.in





# ఈ నెల 29 న ఘనంగా దీక్షా దివస్

మొదటి పేజీ తరువాయి

కదం తొక్కాలని విజ్ఞప్తి చేశారు. అన్ని జిల్లాలకు సీనియర్ నాయ కులను ఇంచార్జిలుగా నియమించామని, ఈ నెల 26న ప్రతి జిల్లాలో ముఖ్య నాయకులు కార్యకర్తలతో సన్నాహాక సమావేశాలు నిర్వహిస్తారని తెలిపారు.డిసెంబర్ 9వ మేడ్చల్ తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణతో దీక్షా దివస్ ముగిస్తామని తెలిపారు. తెలంగాణ తల్లికి ప్రణ మిల్లుతూ ఉత్సవాలు నిర్వహిస్తామని చెప్పారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు అందరూ పాల్గొంటారని కేటీఆర్ తెలిపారు.ఈ నెల 29న దీక్షా దివస్ కార్యక్రమాన్ని తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తాము ని. ఇందులో భాగంగా నిమ్స్ హాస్పిటల్ లో అన్నదానం ఏర్పాటు చేయనున్నట్లు కేటీఆ తెలిపారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో.నిమ్స్ హాస్పిటల్ పాత్ర కూడా ఎంతో ఘన మైందని, నాడు కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి విష మించడంతో నిమ్స్ కు తరలించడంతో అక్కడ. కదన రంగంగా మారిపోయందని గుర్తు చేశారు. మలిదశ ఉద్యమానికి కేంద్ర బిందువుగా మారిన నిమ్స్ హాస్పిటల్లో అన్న దానం కార్యక్రమం నిర్వహిస్తామని కేటీఆర్ తెలిపారు.కాంగ్రెస్ కబంధహస్తాల నుండి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను కాపాడుకోవాలని మరో సంకల్ప దీక్ష చేపట్టాల్సిన తరుణం ఆసన్న మైంది అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణకు స్వీయ రాజకీయ అస్తిత్వమే శ్రీరామ రక్ష అని ప్రొఫెసర్ జయశంకర్ చెప్పిన మాటలను గుర్తుచేశారు. సమైక్య రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ పాలనలో ప్రతి వర్గం, ప్రతి మనిషి బతుకు చిత్రమైన పరిస్థితి ఏర్పడిందని, మళ్లీ ఇవాళ ఆ పరిస్థితితులు తిరిగి కనబడుతు న్నాయని అన్నారు. అదే నిర్బంధం. అదే అణిచి వేత, అవే దుర్భర పరిస్థితులు, ఆందోళనకర మైన పరిస్థితి కనబడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నాను ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించిన కేసీఆర్ స్ఫూర్తితో నేడు మళ్లీ రెండు ఢిల్లీ పార్టీ మెడలు వంచాల్సిన పరిస్థితి ఏర్ప డిందని చెప్పారు. కాంగ్రెస్కు అధికారం ఇస్తే తిరిగి తెలంగాణలో బతుకు అంధకారమైందని అన్నారు.



# మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన ఎమ్మెల్యే యశస్విని

**హైద్రాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**
బీసీ సంక్షేమ,రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ ను మంత్రుల నివాసంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసిన పాలకుర్తి శాసన సభ్యులు మామిడాల యశస్విని రెడ్డి.ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గంలోని పాలకుర్తి,తొర్రురు మండలకేంద్రంలో ఉన్న బస్టాండ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరగా అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్.



# రాపాకపల్లి ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక..

- గ్రామ శాఖ అధ్యక్షులుగా పులిపాక చిరంజీవి

**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:**
మండలంలోని రాపాకపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపెల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ శాఖా కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఈ నూతన గ్రామ కమిటీ ఎన్నిక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి పాల్గొని మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీలను ఎన్నుకోవడం జరిగిందన్నారు.వారు మాట్లాడుతూ ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని తీర్పు ఇచ్చిన అర్ధగంట లోపే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణకు మా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎస్సీ వర్గీకరణను తప్పకుండా తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తాం అంతేకాకుండా ఉద్యోగ నోటిఫికేషన్లను కూడా నిలిపివేసి వర్గీకరణ అమలు చేసిన తర్వాతనే ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తామని అన్నారని,ఈ యొక్క దేశంలోనే ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన మొదటి ముఖ్యమంత్రి నేనే అని పేరు తెచ్చుకుంటానని చెప్పి మోసం చేసి వర్గీకరణను అమలు చేయకుండానే ఉద్యోగాలను విడుదల చేయడం జరిగిందని,అందుకు నిరసనగా మందకృష్ణ మాదిగ డిసెంబర్ 21న హైదరాబాదులో ధర్మ యుద్ధ మహాసభను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆ యొక్క సభకు మాదిగలంత పెద్ద సంఖ్యలో హాజరై తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ను సాధించుకోవాలని అన్నారు.
అనంతరం సింగారపు పవన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు,చిలుక రాజు ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగినది. గ్రామ శాఖ అధ్యక్షులుగా పులిపాక చిరంజీవి ,అధికార ప్రతినిధి వస్కుల సన్నీ ,ఉపాధ్యక్షులు కందుకూరి శ్రావణ్ ,ఉపాధ్యక్షులు ఇమ్మడి బాబు, ప్రధాన కార్యదర్శి కందుకూరి జోసెఫ్, ప్రచార కార్యదర్శి తప్పట్ల మధుకర్,సహాయ కార్యదర్శి కందుకూరి బాలు,కార్యదర్శి కందుకూరి పవన్,కమిటీ మెంబర్స్ ఉమ్మడి మొగిలి కందుకూరి శ్రీనివాస్ కందుకూరి బాబు, ఏం శామ్,ఎస్ ఏలియా,వీ స్వామి,కె పవన్,కే బాబు,కే అద్భుతరావు,ఈ విశ్వనాథం తదితరులను ఎన్నుకున్నారు.

# ప్రజాపాలనను ప్రతిబింబించేలా 9 రోజుల వేడుకలు

మొదటి పేజీ తరువాయి

నెలకొల్పుతారు. వీటితో పాటు కొత్తగా 213 అంబులెన్స్ వాహనాలు అందుబాటులోకి తీసుకు వస్తారు. మరోవైపు ట్రాన్స్జెండర్లకు వైద్య సేవలు అందించేందుకు జిల్లాకో ట్రాన్స్జెండర్ క్లినిక్కు ఏర్పాటు చేయనుంది. హైదరాబాద్ సిటీలో ట్రాఫిక్ సేవలను నియంత్రించేందుకు ట్రాన్స్జెండర్ల సేవలను వినియోగించుకుంటామని, ఆసక్తి ఉన్న వారికి శిక్షణను ఇచ్చి ట్రాఫిక్ వలంటీర్లుగా నియమిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. విజయోత్సవాల్లో భాగంగా ట్రాన్స్జెండర్లను ట్రాఫిక్ వలంటీర్లుగా నియమిస్తారు. హైదరాబాద్ నగరంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను విజయోత్సవాల్లో చేపడుతారు. గోషామహల్లో నిర్మించనున్న ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవనానికి భూమిపూజ చేస్తారు.
ఆరంఘర్ జూపార్క్ ఫ్లై ఓవర్ను ప్రారంభిస్తారు. ఇటీవల నిర్మాణం పూర్తయిన ఆరు ఎస్టీపీలను ప్రారంభిస్తారు. హెచ్సిటీ ప్రాజెక్టులో భాగంగా చేపట్టే వివిధ పనులకు భూమిపూజ చేస్తారు. వీటితో పాటు కేబీఆర్ పార్కు సమీపంలో ఫ్లై ఓవర్లు, అండర్ పాస్లతో ఆరు జంక్షన్లను అభివృద్ధి చేసే రూ.826 కోట్ల భారీ ప్రాజెక్టుకు శ్రీకారం చుడుతారు. హైదరాబాద్లో శిల్పకళా వేదిక సమీపంలో దాదాపు 106 స్టాళ్లతో ఇందిరా శక్తి మహిళా బజార్ను ప్రారంభిస్తారు. తెలంగాణ ఫారెస్ట్ డెవెలప్ మెంట్ కార్పొరేషన్ భవనానికి పునాది రాయి వేస్తారు. వీటితో పాటు అటవీ పర్యాటక శాఖల అధ్వర్యంలో సఫారీ థీమ్ పార్క్, బొటానికల్ గార్డెన్లను ప్రారంభిస్తారు.ఘట్కేసర్లో బాలికలకు ప్రభుత్వ ఐటీఐ, అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ను ఏర్పాటు చేస్తారు. ఇప్పటికే పనులు జరుగుతున్న మల్లేపల్లి, మేడ్చల్, నల్గొండ ఏటీసీలను ప్రారంభిస్తారు. దామరచర్లలో యాదాద్రిలో థర్మల్ పవర్ ప్లాంట్లో 800 మెగావాట్ల ఒక యూనిట్ను జాతికి అంకితం చేస్తారు. దీంటో పాటు రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో 237 సబ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తారు. ఇప్పటికే ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ తరగతులను ప్రారంభిస్తారు. కొత్తగా ప్రభుత్వం తలపెట్టిన స్పోర్ట్ యూనివర్సిటీకి భూమిపూజ చేస్తారు. ఐటీ, ఇండస్ట్రీస్ శాఖ అధ్వర్యంలో ఏఐ సిటీ ఏర్పాట్లతో పాటు పలు ఒప్పందాలు చేసుకుంటారు.



**విజయోత్సవాల సందర్భంగా రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు, కాలేజీల్లో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తారు. అన్ని స్థాయిల్లోని విద్యార్థులు ఈ వేడుకలు జరుపుకునేలా విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తోంది. శాఖల వారీగా నిర్ణీత ప్రణాళిక ప్రకారం సంబంధిత మంత్రుల సారధ్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆయా జిల్లాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు మంత్రులతో పాటు ఈ కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు.**

# నేటి నుండి పార్లమెంటు సమావేశాలు

మొదటి పేజీ తరువాయి



పూర్తవుతున్న సందర్భంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలపై చర్చించారు. ఇక అదానీ లంచాల వ్యవహారం, మణిపూర్ అల్లర్లు, వక్స్ బోర్డు సవరణ బిల్లు, చైనా సరిహద్దు అంశం సహా ప్రజా సమస్యలపై చర్చించాలని అఖిలపక్షంలో విపక్షాలు డిమాండ్ చేశాయి. పార్లమెంటు శీతాకాల సమావేశాలు 25వ తేదీ నుంచి డిసెంబరు 20వ తేదీ వరకు జరగనున్నాయి. వక్స్ సవరణ బిల్లు, 'ఒక దేశం ఒకే ఎన్నిక' జమిలి బిల్లును ఈ సమావేశాల్లోనే ప్రవేశపెట్టాలని మోదీ ప్రభుత్వం భావిస్తోంది. వీటిని కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. స్వతంత్ర భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లయిన సందర్భంగా ఈ నెల 26వ తేదీన రాజ్యాంగ దినోత్సవం నిర్వహించను న్నట్లు కిరెన్ రిజిజు తెలిపారు. సంవిధాన్ సదన్ లోని సెంట్రల్ హాలులో ఈ కార్యక్రమం జరుగు.తుందన్నారు. పార్లమెంట్ భేటీకి ఏపీ పార్టీలు రెడీ..
ఇప్పటికే తాడేపల్లిలో అధినేత చంద్రబాబు అధ్యక్షతన టీడీఎల్పీ సమావేశం జరిగింది. పార్లమెం టులో అనుసరించాల్సిన విధానాలపై చర్చ జరిగింది. మంగళగిరిలో జనసేన పార్టీ కార్యాల యంలో ఇద్దరు ఎంపీలు బాలశౌరి, శ్రీనివాస్ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చర్చించారు. పార్ల మెంటులో అనుసరించాల్సిన విధానాలపై దిశా నిర్దేశం చేశారు. ఇక... పార్లమెంట్ సమావేశాల్లో వైసీపీ వ్యూహం కూడా ఉండబోతోంది. పోలవరం ఎత్తును తగ్గించాలనే నిర్ణయాన్ని వ్యతిరేకిస్తామని, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై నిలదీస్తామని. వక్స్ సవరణ బిల్లును ఒప్పుకోను ని, ప్రత్యేక హోదా కోసం నినదిస్తామని, కార్యకర్తలపై అక్రమ కేసులు, అరెస్టులను చర్చించాలని ఆ పార్టీ నేతలు తీర్మానం చేసుకున్నారు. ఈ స్థితిలో ఆదివారం జరిగిన అఖిలపక్షం భేటీలో టీడీపీ నుంచి లావు కృష్ణదేవరాయలు, జనసేన నుంచి బాలశౌరి, వైసీపీ నుంచి మిథున్ రెడ్డి, విజయసాయి రెడ్డి పాల్గొన్నారు

# సీఎంగా సోరెన్ ప్రమాణ స్వీకారం ముహూర్తం ఖరారు..

మొదటి పేజీ తరువాయి



కాంగ్రెస్ కూటమి ఓడించి అధికారంలోకి వచ్చింది. జార్ఖండ్ అసెంబ్లీలో మొత్తం 81 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. మెజార్టీ మార్క్ 41 కాగా, జేఎంఎం కాంగ్రెస్ కూటమి 56 స్థానాల్లో విజయం సాధించింది. 43 స్థానాల్లో పోటీ చేసిన ఝార్ఖండ్ ముక్తి మోర్చా జేఎంఎం ఏకంగా 34 చోట్ల విజయం సాధించింది. అటు ఎన్డీఏ కూటమి 24 స్థానాలకే పరిమితం అయింది. 68 స్థానాల్లో బీజేపీ పోటీ చేయగా, 21 స్థానాల్లో విజయం సాధించింది. మిత్రపక్షాలైన ఎల్‌జేపీ రామ్‌విలాస్ పాసవాన్ పార్టీ, జేడీయూ, ఏజేఎస్యూ చెరో స్థానంలో విజయం సాధించాయి. బర్హైట్‌లో ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ 39 వేలకుపైగా ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. ఆయన భార్య కల్పనా సోరెన్ గండేలో 13 వేలకుపైగా ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు.



# మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

ఘనత కాంగ్రెస్ పార్టీదే అని, పది నెలల్లో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఇచ్చామన్నారు మంత్రి శ్రీధర్ బాబు.
అంతేకాకుండా..'మాకు సలహాలు ఇవ్వడానికి ప్రతిపక్ష పార్టీ టిఆర్ఎస్ పార్టీకి హృదయం ఉండాలి. బీఆర్ఎస్ పార్టీ నడిపించుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణ ఇచ్చింది సోనియాగాంధీ. సోనియా గాంధీ ఆలోచనల్లో విద్యా వైద్యం రైతులకు సాగునీరు వంటివి ఇవ్వడమే సోనియా గాంధీ లక్ష్యం. మేము ఇచ్చిన ప్రజా వాగ్దానాలు తప్పకుండా నెరవేరుస్తాం. గతంలో హరీష్ రావు పత్తిపాకలో పల్లె నిద్ర చేసి రిజర్వాయర్ నిర్మిస్తానని చెప్పి నిర్మించలేక అబద్ధాలు చెప్పాడు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం అయితే ధర్మపురి పెద్దపల్లి నియోజకవర్గంలోని భూములు సస్యశ్యామలం అవుతాయి' అని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు.

# మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**
గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, హైదరాబాదులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచిన ఇల్లందు మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య మృతి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు విచారం వ్యక్తం చేస్తూ సంతాపం తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పాటుపడిన అబ్బయ్య సేవలు మరువలేనివి అన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా ఇల్లెందు నియోజకవర్గ అభివృద్ధిలో తన ముద్ర వేశారని అలానే ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యల పరిష్కారానికి ఆయన అహర్నిషలు కృషి చేశారన్నారు. 2009లో తాను ఖమ్మం నుంచి ఎంపీగా గెలిచిన సమయంలో అబ్బయ్యకు ఇల్లందు నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున టికెట్ ఇప్పించి ఎమ్మెల్యేగా గెలిపించుకున్న విషయాన్ని ఈ సందర్భంగా మాజీ ఎంపీ నామ గుర్తు చేసుకున్నారు. అబ్బయ్య గారి మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సంతాపం తెలుపుతూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.





# రాఘవరావు కుటుంబానికి మంత్రి పొంగులేటి పరామర్శ

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**
తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యక్తిగత సహాయకుడు (పీఏ) కొమరగిరి రాఘవరావు తండ్రి కొమరగిరి రంగారావు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయారు. ఈ నేపథ్యంలో వారి కుటుంబాన్ని మంత్రి పొంగులేటి పరామర్శించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు.

# బాలికల గురుకుల కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో

**జనగామ,తెలంగాణ ముచ్చట్లు:**
పాలకుర్తి మండలం,గూడూరు గ్రామంలో ఉన్న గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలను ఎంపీడీవో రాములు ఆకస్మిక తనిఖీ చేశారు.పరిసరాల పరిశుభ్రత,విద్యార్థినిల ఆరోగ్యం,వంటగది, సిబ్బంది పనితీరు,స్టోర్ రూమ్లను పరిశీలించారు.అనంతరం ప్రిన్సిపల్ రేణుక,ఎంపీడీవో విద్యార్థినిలతో కలిసి సహపంక్తి భోజనం చేసారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి వారికి భవిష్యత్తు మార్గ నిర్దేశం చేశారు.





# బిసి హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మార్వో

**జనగామ,తెలంగాణ ముచ్చట్లు:**
దేవరుప్పుల మండలం, చిన్నమడూర్ గ్రామంలో ఉన్న బిసి హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన దేవరుప్పుల మండల తహసీల్దార్ ఎం.మహిపాల్ రెడ్డి. పరిసరాల పరిశుభ్రతను, విద్యార్థుల ఆరోగ్యాన్ని,వంటగదిని,సిబ్బంది పనితీరు,స్టోర్ రూమ్లను,ఆట స్థలాన్ని,రిజిస్టర్లను పరిశీలించారు.వారి వెంట ఆర్ఐలు రాజు,ఆంధ్రయ్య,తదితరులున్నారు

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
తెలుగు దిన పత్రిక

# 30న రైతు సదస్సును విజయవంతం చేయండి

**వనపర్తి జిల్లా ప్రతినిధి ,తెలంగాణ ముచ్చట్లు:**

ఈనెల 30న మహబూబ్ నగర్ లోజరగనున్నరైతు సదస్సును రైతులంతా తరలివచ్చి విజయవంతం చేయాలి అని కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు .ఆదివారం పెద్దమందడి మండలంలోని అలవాల, పెద్దమందడి, మణిగిల గ్రామాలలోని కొనుగోలు కేంద్రాల దగ్గరకి వెళ్లి రైతులను కోరడం జరిగింది.

వ్యవసాయంలో వచ్చిన ఆధునాతన సాగు పద్ధతులు, మెలకువలను రైతులకు తెలియజేసేలా వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, పశుసంవర్ధక శాఖల ఆధ్వర్యంలో స్టాళ్లను ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుంది. ఈనెల 28 నుండి రైతుల కోసం వివిధ వ్యవసాయ శాఖల స్టాళ్లను ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుంది. ఈనెల 30వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా మంత్రులు ఎమ్మెల్యేలు పాల్గొంటున్నారు. యూనివర్సిటీ అభివృద్ధి చేసిన కొత్త వంగడాలు, ఆయిల్ పంప్ కంపెనీలు నూతన ఆవిష్కరణలు, రైతులకు ఉపయోగపడేందుకు అందుబాటులోకి వచ్చిన



వివిధ కంపెనీ వినూత్న ఉత్పత్తులను ఇక్కడ స్టాల్ ఏర్పాటు చేసి ఉంచుతారు. ఆధునాతన పరికరాలు, ఎలక్ట్రిక్ ట్రాక్టర్లు, డ్రోన్లు, వాటిని అన్నిటిని ప్రదర్శనలో ఉంచుతారు. రైతులందరూ 30న జరిగే సభను వచ్చి వెళ్లే విధంగా కాకుండా రైతులకు అవగాహన కల్పించేలా మూడు రోజులపాటు 28వ తేదీ నుండి స్టాళ్లను అందుబాటులో ఉంచి మహబూబ్ నగర్ లో రైతు సదస్సులు నిర్వహించడం జరుగుతుంది. రాష్ట్రంలోని రైతులు దేశంలో వ్యవసాయ సాగు విధానాల్లో వస్తున్న మార్పులపై అవగాహన పెంచుకునేలా సదస్సు నిర్వహించడం జరుగుతుంది. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని రైతులందరూ పాల్గొని రైతు అవగాహన సదస్సు విజయవంతం చేయాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో పెద్దమందడి సింగల్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్, సింగల్ విండో డైరెక్టర్ నరేష్ కుమార్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, శ్రీనివాసులు, గట్టు మన్యం, రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## డీజీపీ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్న వరంగల్ పోలీస్ అధికారులు..

**వరంగల్,తెలంగాణ ముచ్చట్లు:**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు రాష్ట్ర పోలీస్ డీజీపీ జితేందర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు. ప్రశంస పత్రాలు అందుకున్న పోలీస్ అధికారులు గతంలో పనిచేసిన పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి లాంటి మత్తు పదార్థాలను నియంత్రించడంతో పాటు, గంజాయి అక్రమ రవాణాకు పాల్పడిన నేరస్థులకు పది సంవత్సరాలకు పైగా జైలు శిక్ష పడటంలో కృషి చేసినందుకు గాను హైదరాబాద్ పోలీస్ శాఖ ప్రధాన కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో రాష్ట్ర పోలీస్ డీజీపీ చేతుల మీదుగా వరంగల్ పోలీస్ కమిషరేట్ కు చెందిన పోలీస్ అధికారులు ప్రశంస



పత్రాలను అందుకున్నారు. ప్రశంస పత్రాలు అందుకున్న వారిలో కెయూసి ఇన్స్పెక్టర్ రవి కుమార్, సుబేదారి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి, సంగెం ఎస్.ఐ నరేష్, పరకాల హెడ్కానిస్టేబుల్ సుధాకర్ వున్నారు. ఈ సందర్భంగా ప్రశంస పత్రాలను అందుకున్న పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

## ప్రజల విశ్వాసం కోల్పోయిన టిఆర్ఎస్ పార్టీకి ధర్నా చేసే నైతిక హక్కు లేదు


- **టిపిసిసి గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్**

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

ప్రజల విశ్వాసం కోల్పోయిన టిఆర్ఎస్ పార్టీకి ధర్నాలు చేసే నైతిక హక్కు లేదని టిపిసిసి గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ విమర్శించారు గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు లేని ప్రేమ గిరిజనులపై ఇప్పుడు ఎక్కడిదని ఆయన ప్రశ్నించారు లగచర్ల మంటను మానుకోటకు విస్తరించాలన్న మీ దురాలోచన ప్రయత్నాన్ని చైతన్యవంతులైన మహబూబాబాద్ ప్రజలు తిప్పి కొట్టాలన్నారు 10 సంవత్సరాల మీ పాలనలో ప్రశ్నించిన వారిని బెదిరించి జైల్లో పెట్టిన మీరు ధర్నాలు,రాస్తారోకోలు అంటూ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు ప్రజల విశ్వాసం కోల్పో



యిన మీరు కోర్టు అనుమతితో ఎన్ని ధర్నాలు చేసిన దండగే అని వెంకట రమేష్ గౌడ్ పేర్కొన్నారు



## కులాంతర వివాహ వ్యవస్థ సామాజిక సమానత్వాన్ని సాధించడానికి ఉపయోగపడుతుంది

- **మాజీ ఎస్సీ కమిషన్ సభ్యులు రాములు**

**వనపర్తి జిల్లా ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు:**

వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామం దళిత సామాజిక వర్గానికి చెందిన బోడి అంజనేయులు కుమారుడు ప్రవీణ్ కుమార్, హైదరాబాద్ కు చెందిన పూజ ఇరువురు ప్రేమించుకుని పెద్దలను ఒప్పించి కులాంతర వివాహం చేసుకున్నారు. ఆదివారం వెల్టూర్ గ్రామంలో వధువు నివాసంలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ వేడుకల్లో మాజీ ఎస్సీ కమిషన్ సభ్యులు రాములు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కులతత్వాన్ని నిర్మూలించడానికి , సామాజిక సమానత్వాన్ని సాధించడానికి కులాంతర వివాహాలు ఉపయోగపడతాయని అన్నారు. తనకు నచ్చిన వ్యక్తిని వివాహం చేసుకునే హక్కు రాజ్యాంగం కల్పించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భారత ప్రభుత్వం కులాంతర వివాహాలను ప్రోత్సహిస్తుందని తెలిపారు.

## దేశానికి దిక్సూచి జనసేనాని..

- **జనసేనపార్టీ ఇంచార్జ్ గాదె పృథ్వి**

**స్టేషన్ ఘనపూర్,తెలంగాణ ముచ్చట్లు:**

జాతీయ రాజకీయాల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చెరగని ముద్ర వేసి దేశానికి దిక్సూచి అయ్యారని జనసేనపార్టీ రాష్ట్ర నాయకులు,నియోజకవర్గ ఇంచార్జ్ గాదె పృథ్వి అన్నారు.నియోజకవర్గ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మహారాష్ట్ర ఎన్నికల్లో యన్డిఎ మహాయుతి కూటమి అభ్యర్థుల తరుపున జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రచారం చేసి ప్రచారం చేసిన అన్నీ స్థానాల్లో అభ్యర్థులను గెలిపించారని పేర్కొన్నారు.మహారాష్ట్ర రాజకీయ చరిత్రలోనే బీజేపీ ఎప్పుడు గెలవని స్థానాల్లో కూడా అభ్యర్థులను గెలిపించి జాతీయస్థాయిలో రికార్డు సృష్టించారని తెలిపారు.పవన్ కళ్యాణ్ రాజకీయ వ్యూహాలతో దేశం మొత్తం జనసేన వైపు చూస్తుందన్నారు.జాతీయ రాజకీయాల్లో అధినేత పవన్ కళ్యాణ్ తనదైన ముద్ర వేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో జనసేన బలమైన పార్టీగా మారబో




తుందని ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణ రాజకీయాల్లో కూడా జనసేన చురుకైన పాత్ర పోషిస్తుందన్నారు. తెలంగాణలో ప్రజల తరుపున జనసేనపార్టీ పోరాడుతుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు ఎండగడుతూ ఆరు గ్యారంటీల అమలుకై జనసేన పోరాటానికై సిద్ధమైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు మహమ్మద్ రజాక్,మునిగాల పవన్,భాషబోయిన సమ్మయ్య,అక్కెనపల్లి సాయి, గ్యార బన్నీ, సంజయ్,ఉస్సన్ తదితరులు ఉన్నారు.



## వన సమారాధనలతో ఐక్యత..

- **ఆర్యవైశ్య, కుమ్మర ఆత్మీయ భోజన వేడుకల్లో ఎంపీ రఘురాంరెడ్డి**
- **చెరుకూరి తోటలో మంత్రి పొంగులేటితో కలిసి హాజరు**

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ప్రతి ఏడాది కార్తీక మాసంలో నిర్వహించే ఆత్మీయ వనభోజనాలతో అందరిలో ఐక్యత పెంపొందుతుందని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన నగరంలోని చెరుకూరి వారి మామిడి తోటలో నిర్వహించిన ఆర్యవైశ్య వనసమారాధనకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తో కలిసి హాజరై.. అందరినీ ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ..నిత్యం ఉరుకులు.. పరుగుల జీవితంలో ఇలా అందరూ ఒకచోటికి చేరడం ఎంతో ఆనందాన్ని నింపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో.. పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, ఆర్యవైశ్య సంఘ నాయకులు పులిపాటి ప్రసాద్, చిన్ని కృష్ణారావు, గుమ్మడవెల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు అనంతరెడ్డి, స్పూర్తి ఓం రాధాకృష్ణ, ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ బాయ్, రామకృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


బల్లేపల్లి లో కుమ్మర వనభోజనాలకు హాజరు..

నగరంలోని బల్లేపల్లిలో మలీదు జగన్ మామిడి తోటలో నిర్వహించిన కుమ్మర వన భోజనాలకు ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి హాజరయ్యారు. సంఘానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని అభయమించ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, పద్మశ్రీ వనజీవి రామయ్య, నాయకులు స్పూర్తి ఓం రాధాకృష్ణ, మొగిలిచర్ల సైదులు, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై కమెడియన్ అలీకి నోటీసుల

**వికారాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

కమెడియన్ అలీకి ఊహించని షాక్ తగిలింది. అక్రమ నిర్మాణాలపై ఆయనకు తాజాగా నోటీసులు జారీ చేశారు అధికారులు. అక్రమ నిర్మాణాలు చేస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో అలీకి నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. వికారాబాద్ నవాబ్ పేట, ఏక్ మామిడి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ : 345 లో మహమ్మద్ అలీ తండ్రి స్వర్గీయ మహమ్మద్ భాషా పేరు మీద ఒక ఫామ్ హౌస్ ఉన్నది. ఈ ఫామ్ హౌస్ లో గ్రామ పంచాయతీ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణం చేపట్టినట్లు గుర్తించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి శోభారాణి ఈనెల 5న మొదటి నోటీసు జారీ చేశారు. అట్టి నోటీసుకు ఎలాంటి రిప్లై రాకపోవడంతో మళ్ళీ గత నవంబర్ 22 న శుక్రవారం మరో నోటీస్ ఇచ్చారు. ఈ నోటీసు ప్రకారం మూడు రోజుల్లో నిర్మాణానికి ఎలాంటి అనుమతులు ఉన్నాయి. దానికి సంబంధించిన పత్రాలు గ్రామ పంచాయతిలొ ఇవ్వాలని తెలిపారు.కాగా, ఈ నోటీసులపై తన తరఫు లాయర్ ద్వారా జవాబు చెప్పేందుకు అలీ సిదమవుతున్నటు సమాచారం.



కొందరు తనపై చేస్తున్నారని అందులో భాగంగానే ఇలా నోటీసులు పంపారని ఆరోపిస్తున్నారట అలీ. అయితే దీనిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




## త్రిస్సూర్‌లో జాతీయ పన్ను సదస్సు విజయవంతం

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ టాక్స్ ప్రాక్టీషనర్స్ దక్షిణ విభాగము ఆధ్వర్యంలో శనివారం కేరళ రాష్ట్రంలోని త్రిస్సూర్ లో నిర్వహించిన జాతీయ పన్ను సదస్సులో ప్రత్యక్ష మరియు పరోక్ష పన్నులలో ఎదుర్కొంటున్న సవాళ్ళ పై జరిగిన చర్చాగోష్ఠి లో ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ టాక్స్ ప్రాక్టీషనర్స్ దక్షిణ విభాగపు సంయుక్త కార్యదర్శి ఉల్లిబోయిన సైదులు (ఖమ్మం) తెలంగాణ తెలంగాణ టాక్స్ ప్రాక్టీషనర్స్ పూర్వ అధ్యక్షులు మరియు ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ టాక్స్ ప్రాక్టీషనర్స్ దక్షిణ విభాగపు కార్యనిర్వాహక కమిటీ ప్రస్తుత సభ్యులైన నగేశ్ రంగి పాల్గొని వృత్తిపరమైన నీతి అనే అంశంపై ప్రసంగించారు. ఉదయం జరిగిన కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా కేరళ ఉన్నత న్యాయస్థాన గౌరవ న్యాయమూర్తి హరిశంకర్ వీ మీనన్ హాజరై ప్రసంగించారు. కార్యనిర్వహక కమిటీ చైర్మన్ గణేశన్ కన్వీనర్ రామచంద్రన్ కోశాధికారి విజయన్ ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ టాక్స్ ప్రాక్టీషనర్స్ పూర్వాధ్యక్షులు మల్లాది శ్రీనివాసరావ్ మరియు దక్షిణ విభాగపు చైర్మన్ రామరాజు శ్రీనివాసరావ్ కార్యదర్శి చక్ర రమణ ఏపీ టాక్స్ బార్ అసోసియేషన్ కార్య నిర్వాహక సభ్యులైన నెమ్మాని సోమేశ్వర్ తెలంగాణ టాక్స్ ప్రాక్టీషనర్స్ సభ్యులైన యోగానంద్ మరియు చీడే అయ్యప్ప పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా నుండి హాజరైన సీనియర్ సభ్యులైన చీరాల మల్లికార్జున్ దేవ్ ను కార్యనిర్వాహక కమిటీ ఘనంగా సత్కరించారు



## ఎస్టీ రిజర్వేషన్ ఘనత కాంగ్రెస్ దే..

- **తన తండ్రి సురేందర్ రెడ్డి, సీనియర్ నేత నూకల రామచంద్రారెడ్డి ద్వారానే సాధ్యమైంది**
- **బంజారాల వన సమారాధనలో ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి**

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

రాష్ట్రంలో ఈరోజు అమలవుతున్న ఎస్టీ రిజర్వేషన్ ఘనత కాంగ్రెస్ కే దక్కుతుందని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. రఘునాథపాలెం పరిధి నాగులమ్మ దేవాలయం ఎదురు మామిడి తోటలో ఆదివారం నిర్వహించిన బంజారాల వన సమారాధనకు ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. 1970 దశకం లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్నప్పుడు లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించడం కోసం.. అప్పుడు ఎంపీగా ఉన్న తన తండ్రి రామ సహాయం సురేందర్ రెడ్డి, రాష్ట్ర మంత్రిగా ఉన్న నూకల రామచంద్రారెడ్డి విశేష కృషి చేశారని తెలిపారు. అప్పుడు చేసిన కృషి ఫలితం ఇప్పుడు మనం చూస్తున్నామని.. ఆనందం వ్యక్తం చేశారు. లంబాడీలు తొలినుంచీ కాంగ్రెస్ పక్షమేనని గుర్తు చేశారు. ఇటు ఖమ్మం జిల్లాతో పాటు.. అటు మహబూబాబాద్, డోర్నకల్ ప్రాంతాల్లోని గిరిజనులతో తమకు విడదీయలేని అనుబంధం ఉందని అన్నారు. అనంతరం బంజారా సంఘం నాయకులు.. ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో.. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, నాయకులు చక్రవర్తి, మంగీలాల్, స్పూర్తి ఓం రాధాకృష్ణ, పాపాలాల్, మంగ్యా తదితరులు పాల్గొన్నారు.



## ప్రార్ధన మందిరాల నిర్మాణానికి మంత్రి పొంగులేటి వితరణ

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలంలోని పలు ప్రార్ధన మందిరాల నిర్మాణానికి ఆదివారం విరాళాలు అందజేశారు. భైరవునిపల్లి గ్రామంలో కాటమయ్య దేవాలయానికి రూ. రెండు లక్షలు, బంగారు మైసమ్మ దేవాలయానికి రూ.50వేలు, గువ్వలగూడెం గ్రామంలోని గంగమ్మ తల్లి దేవాలయానికి రూ. 50వేలు, మసీదు నిర్మాణానికి రూ. 50వేలను అందించారు. అదేవిధంగా నేలకొండపల్లి గ్రామంలోని కాటమయ్య ఆలయానికి రూ. లక్ష, మంగాపురం తండా సేవాలాల్ గుడికి రూ. లక్షను అందజేశారు. ఈ మొత్తాన్ని మంత్రి పొంగులేటి తన క్యాంపు కార్యాలయంలో ఆయా ప్రార్ధన మందిరాల కమిటీ బాధ్యులకు, నాయకులకు ఇచ్చారు.


## నేడే ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం..

- **జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు;**

నేడు మధిర పట్టణములో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా నేడు మధిర పట్టణం మునిసిపల్ రోడ్ లోని వర్తక సంఘ భవనంలో జయ జయహే ప్రజా పాలన కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ సంగీత, నాటక అకాడమీ



చైర్ పర్సన్ ప్రొ. ఆలేఖ్య పుంజాలా చే సాంస్కృతిక కార్యక్రమాలు సాయంత్రం 6 గంటల నుండి నిర్వహించనున్నట్లు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
తెలుగు దిన పత్రిక
www.telanganamuchatlu.in





# మేం.. ప్రజాకోర్టులో గెలిచాం..

**బెంగళూరు,తెలంగాణ ముచ్చట్లు:**

ప్రజాకోర్టులో గెలిచామని ముఖ్యమంత్రి సిద్దరామయ్య సంతోషం వ్యక్తం చేశారు. మూడు స్థానాల్లో మా అభ్యర్థులకు ప్రజలు ఆశీస్సులు అందించారని వారికి ధన్యవాదాలన్నారు. విజయానికి కార్యకర్తల కృషి, నాయకుల కష్టం ఉందన్నారు.

ప్రజాకోర్టులో గెలిచామని ముఖ్యమంత్రి సిద్ద రామయ్య సంతోషం వ్యక్తం చేశారు. మూడు స్థానాల్లో మా అభ్యర్థులకు ప్రజలు ఆశీస్సులు అందించారని వారికి ధన్యవాదాలన్నారు. విజయానికి కార్యకర్తల కృషి, నాయకుల కష్టం ఉందన్నారు. బెంగళూరులో శనివారం మీడియాతో మాట్లాడారు. మా ప్రభుత్వ సాధనలను ప్రజలు విశ్వసించారన్నారు. కాంగ్రెస్ పార్టీ వాస్తవాలను ప్రజలు గమనించారన్నారు. బీజేపీజేడీఎస్‌లు నిరంతరం తప్పుడు ప్రచారం చేసినా వారి పట్ల కనీస సానుభూతి చూపలేదన్నారు. మా ప్రభుత్వంతోపాటు నన్ను విమర్శలు చేసే పార్టీకి తగిన గుణపాఠం లభించిందన్నారు. ఏడాదిన్నర క్రిందట 135 స్థానాల్లో గెలుపొందామని ప్రస్తుతం మూడింటితో 138కి చేరిందన్నారు.

శిగ్గావిలో ముస్లిం అభ్యర్థికి టిక్కెట్ ఇచ్చినప్పుడు వ్యతిరేకత వచ్చిందని అనంతరం అక్కడివారంతా కలసి పనిచేశారన్నారు. బీజేపీ మతతత్వపార్టీకి మద్దతు ఇవ్వరాదని తీర్మానించారన్నారు. చెన్నపట్టణలో కుమార స్వామి, దేవేగౌడలు చేసిన ప్రచారంను ప్రజలు నమ్మలేదన్నారు. దేవేగౌడతో ఎన్నో ఏళ్లు కలసి ఉన్నానని అయినా నాపట్ల తీవ్రమైన ఆరోపణలు చేశారన్నారు. నా గురి సిద్దరామయ్య అంటూ అహంకారంతో మాట్లాడారన్నారు. 40ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నానని, రెండుసార్లు సీఎంగా, డీసీఎంగా మంత్రిగా నేనెప్పుడూ అలా మట్లాడలేదన్నారు. ఎన్నికలలో కుటుంబమంతా ఏడ్చారని అయినా ప్రజలు మాకే ఓటు వేశారన్నారు.

కేరళ రాష్ట్రం వాయనాడ్‌లో ప్రియాంకగాంధీ భారీ మెజారిటీతో గెలుపు సాధించడంపై సీఎం సిద్దరామయ్య, డీసీఎం డీకే శివకుమార్‌లు హర్షం వ్యక్తం చేశారు. ప్రియాంకగాంధీకి ఫోన్‌చేసి అభినందనలు తెలిపారు. కేరళ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఝార్ఖండ్‌లో సీఎం సోరన్‌ను ఈడీ జైలుకు పంపడం, తప్పుడు కేసులో వేధించారనేది ప్రజలు గుర్తించారన్నారు

కాంగ్రెస్ పార్టీ విజయంతో రాష్ట్రమంతటా సంబరాలు చేసుకున్నారు. కేపీసీసీ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు సౌమ్యరెడ్డి నేతృత్వంలో కేపీసీసీ కార్యాలయం వద్ద బాణాసంచా పేల్చి స్వీట్లు పంచుకున్నారు. వేడుకలు, ర్యాలీలు నిర్వహించారు.

# లగచర్లలో ప్రజలు తిరగబడడంతో ఇప్పుడు ఇండస్ట్రియల్ కారిడార్ అని మాట మార్చార

- **లగచర్లలో ఏర్పాటయ్యేది ఇండస్ట్రియల్ కారిడార్ అన్న హరీశ్ రావు**
- **మండిపడిన హరీశ్ రావు**
- **కాంగ్రెస్ ఏడో గ్యారంటీ ఇక్కడ ఖూనీ అయిందని వ్యాఖ్యలు**



**తెలంగాణ ముచ్చట్లు, స్టేట్ బ్యూరో:**

కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లలో ఏర్పాటయ్యేది ఫార్మా సిటీ కాదని, ఇండస్ట్రియల్ కారిడార్ అని సీఎం రేవంత్ రెడ్డి నిన్న వెల్లడించిన సంగతి తెలిసిందే. దీనిపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు స్పందించారు. లగచర్లలో ప్రజలు, రైతులు తిరగబడడంతో ఇప్పుడు ఇండస్ట్రియల్ కారిడార్ అని మాట మార్చారని విమర్శించారు. కాంగ్రెస్ ఏడో గ్యారంటీ ప్రజాస్వామ్యం ఇక్కడ ఖూనీ అయిందని పేర్కొన్నారు. లగచర్లకు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను వెళ్లనివ్వడంలేదని ఆరోపించారు. ఫార్మాసిటీ ఏర్పాటు చేస్తున్నట్టు గతంలో గెజిట్ కూడా ఇచ్చారని, ప్రజాగ్రహం రావడంతో ఇండస్ట్రియల్ కారిడార్ అంటున్నారని దుయ్యబట్టారు.

మహారాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. కాంగ్రెస్ దొంగ హామీలను మహారాష్ట్ర ప్రజలు నమ్మలేదని తెలిపారు. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చడంలేదని ధ్వజమెత్తారు. బాండ్ పేపర్లపై రాసిచ్చి ప్రజలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండో విడత దళిత బంధు డబ్బులు అడిగితే దళితులపై దాడి చేశారని మండిపడ్డారు. తెలంగాణకు కాంగ్రెస్ చేసిన మోసాన్ని ప్రజలు గమనించారని వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ బుద్ధి తెచ్చుకోవాలని హరీశ్ రావు హితవు పలికారు.

ఇవాళ హుజూరాబాద్ లో హరీశ్ రావు మీడియా సమావేశం ఈ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చాలా రోజుల తర్వాత హుజూరాబాద్ జర్నలిస్టులతో మాట్లాడటం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి అబద్ధాలు ప్రచారం చేయడంలో డబుల్ పీహెచ్‌డీ ఇవ్వొచ్చని ఎద్దేవాచేశారు. పట్టపగలు గోబెల్స్ ప్రచారం చేస్తుంటాడని అన్నారు. "కర్ణాటక, తెలంగాణలో గ్యారెంటీల పేరుతో మోసం చేశారు. మహారాష్ట్రలోనూ గ్యారెంటీ పేరుతో మోసం చేయబోయారు. అక్కడకు వెళ్లి మహిళలకు మూడు వేలు, రైతులకు రుణమాఫీ చేస్తాం అన్నారు. సీఎం, మంత్రులు వెళ్లి ప్రచారం చేశారు. వీరిని చూస్తే తెలంగాణలో చేసిన మోసం గుర్తించారు... ఆ మోసాన్ని గ్రహించారు... ఎన్నికల్లో బుద్ధి చెప్పారు. నూటొక్క దేవుళ్ళ మీద ఓట్లు పెట్టి మోసం చేశారు" అని విమర్శించారు.

# అదానీకి బిగ్ షాక్..

**తెలంగాణ ముచ్చట్లు, స్టేట్ బ్యూరో:**



ప్రముఖ పారిశ్రామిక వేత్త, అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీపై అమెరికాలో ఇటీవల కేసు నమోదైన విషయం తెలిసిందే. సోలార్ ప్రాజెక్ట్ విషయంలో భారీ లంచం ఇచ్చినట్లు ఆరోపణల నేపథ్యంలో అదానీపై కేసు నమోదైంది. అదానీతో పాటు తన మేనల్లుడు సాగర్, మరో ఏడుగురిపై కూడా అమెరికాలో కేసు నమోదైంది.

నోటీసులకు వివరణ ఇవ్వకపోతే..

ఇప్పుడు ఈ కేసులో మరో ట్విస్ట్ చోటు చేసుకుంది. సాగర్‌కి అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ ఇటీవల సమన్లు జారీ చేసింది. ఈ ఆరోపణలపై వివరణ ఇవ్వాలని అహ్మదాబాద్‌లో ఉన్న సాగర్ బోదక్ దేవ్ ఇంటికి ఈ నోటీసులు పంపింది. అయితే వీటిపై 21 రోజుల్లోగా కోర్టుకు వివరణ ఇవ్వాలని తెలిపింది. నోటీసులకు వివరణ ఇవ్వకపోతే.. తీర్పు వ్యతిరేకంగా ఉంటుందని అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ హెచ్చరించింది.

ఇదిలా ఉండగా.. భారతదేశపు అతిపెద్ద సోలార్ పవర్ ప్లాంట్ ప్రాజెక్ట్ విషయంలో అదానీ కంపెనీ అధికారులకు రూ.2200 కోట్లు ఇచ్చినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే గౌతమ్ అదానీతో అతని మేనల్లుడు సాగర్‌పై కూడా కేసు నమోదు చేశారు. వీరితో పాటు మరో ఏడుగురిపై కూడా కేసు నమోదు చేశారు. ఈ కేసులో అదానీ తప్పు చేశాడని రుజువు అయితే 2 మిలియన్ల డాలర్ల జరిమానా విధించడంతో పాట ఐదేళ్ల పాటు జైలు శిక్ష కూడా విధించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

ఫారిన్ కరప్ట్ ప్రాక్టీసెస్ యాక్ట్ (ఎఫ్‌సీపీఏ) కింద అమెరికా ఇన్వెస్టర్లను అదానీ మోసం చేసినట్లు అభియోగాలు వచ్చాయి. కాగా ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా అమెరికన్ సోలార్ ప్రొడక్షన్ కంపెనీలతో టైఅప్ అయ్యి ఇండియాలో 20 ఏళ్ల వరకు సౌరశక్తి ఉత్పత్తి చేయాల్సి ఉంటుంది. అందువల్ల ఈ కాంట్రాక్ట్ తనకే దక్కాలని అదానీ దాదాపు రూ.2200 కోట్లు లంచం ఇచ్చాడని ఫారెన్ ఇన్వెస్టర్లు ఆరోపిస్తున్నారు.

# ఉగాది నాటికి వెలుగుమట్ల అర్బన్ పార్క్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి ..

- **రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**



ఉగాది నాటికి వెలుగుమట్ల అర్బన్ పార్క్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఆదివారం మంత్రి, ఖమ్మం నగరపాలక సంస్థ 15 డివిజన్ లో పర్యటించి టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు 2 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన వెలుగుమట్ల అర్బన్ పార్కు రోడ్డు నిర్మాణ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వెలుగుమట్ల అర్బన్ పార్కుకు డబుల్ లైన్ రోడ్డు నిర్మాణం నాణ్యతతో ఉగాది నాటికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, ఏజెన్సీలకు సూచించారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రజలు అధిక సంఖ్యలో వెలుగుమట్ల అర్బన్ పార్కు కు వచ్చి కొంత సమయం ప్రశాంతంగా గడిపే విధంగా దీనిని అభివృద్ధి చేయాలని, వెలుగుమట్ల అర్బన్ పార్క్ స్థలం ఎక్కడి వరకు ఉందో సర్వే చేసి ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని మంత్రి రెవెన్యూ అధికారులకు సూచించారు. ఖమ్మం నగర సమీప స్థలంలో మనకు అద్భుతమైన వెలుగుమట్ల అర్బన్ పార్క్ ఉండటం మన అదృష్టమని, ఖాళీ స్థలంలో అర్బన్ పార్క్ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలు, ప్రతిపాదనలు తయారుచేసి అందించాలనిమంత్రి ఆదేశించారు.ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు పూర్తి స్థాయిలో పరిష్కరించి వారి నుంచి ఫీజులు వసూలు చేయాలని, మున్సిపాలిటీకి ఆదాయం సమకూర్చాలని మంత్రి తెలిపారు. నగరంలో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా అమలు చేయాలని అన్నారు. హోర్డింగులు ద్వారా మరింత ఆదాయం సమకూరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, 15వ డివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణ, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ముస్లిం మైనారిటీల సమస్యల పై పోరాడాలి

- **సమ్మన్ ఎన్ జి ఓ వ్యవస్థాపక గౌరవ అధ్యక్షుడు అడ్వకేట్ సాదిక్ షైక్**

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ఖమ్మం గౌరవ పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘు రామ రెడ్డి ని అడ్వకేట్ సాదిక్ షేక్ ఆధ్వర్యంలో వక్ఫ్ చట్ట సవరణ బిల్ ను వ్యతిరేకించాలని సమ్మాన్ ఎన్ జి ఓ గౌరవ సభ్యులు మరియు ముఖ్య మైనారిటీ నాయకులు నివేదించడం జరిగింది. నేటి నుంచి శీతాకాల పార్లమెంట్ సమావేశాలు మొదలవనున్న విషయం మనందరికీ తెలిసిందే , ముఖ్యంగా వక్ఫ్ చట్ట సవరణ బిల్ మరియు జేపిసి వక్ఫ్ కమిటీ నివేదిక పై వాడి వేడి చర్చ జరగనుంది ఇటువంటి సందర్భం లో ఖమ్మం ఎంపీ కూడా ఖచ్చితంగా వక్ఫ్ సవరణ బిల్ కు వ్యతిరేకంగా ప్రశ్నించాలని, ఓటు వేయాలని కోరడం జరిగింది. ఇండియా కూటమి నేతృత్వం లో రాహుల్ గాంధీ వక్ఫ్ చట్ట సవరణ బిల్ కి వ్యతిరేకంగా పోరాడుతున్న అంశాన్ని కొనియాడుతూ సాదిక్ షేక్ గుర్తు చేశారు. ఖమ్మం లోకల్ సమస్యల్లో భాగంగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఉచితంగా అందిస్తున్న "జనాజా వెహికిల్" పరిమితిని కేఎంసి కార్పోరేషన్ కు 500 మీటర్ల నుండి 1 కిలో మీటర్ దూరంలో ఉన్న ముస్లిం మైనారిటీలు అధికంగా నివసించే ప్రాంతాలు అయినటువంటి వరంగల్ క్రాస్ రోడ్డు, కరుణగిరి కాలని, ఇందిరమ్మ గృహాలు, గుర్రాల పాడు కాలని ఇందిరమ్మ గృహాలు, అగ్రహారం గాంధీనగర్ కాలని తదితర ఏరియాల కు కూడా ఉచిత జనాజా వెహికిల్ సేవలను పొడిగించాలని సమ్మాన్ ఎన్ జి ఓ తరపు నుండి వినతి పత్రం సమర్పించడం జరిగింది. వినతి పత్రం సమర్పించిన వారిలో ముస్లిం మైనారిటీ నాయకులు ఇమామ్, ఫరీద్, సమ్మన్ ఎన్ జి ఓ సభ్యులు ఉబెద్ ఉర్ రెహమాన్, సుల్తాన్, షాహిద్, అబ్దుల్లా, ముజస్సిం తదితర ముఖ్యులు పాల్గొన్నారు..



# ఎల్లప్పుడూ.. అందుబాటులో ఉంటాం

- **రెడ్డి సంఘం వన సమారాధనలో రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ప్రజలందరికీ ఎల్లప్పుడూ.. అందుబాటులో ఉంటామని.. అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. మధిర తునికపాడు వద్ద మామిడి తోటలో ఆదివారం నిర్వహించిన రెడ్డి సంఘం వారి వనభోజనాలకు వీరు హాజరై.. సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. ఇలాంటి వన సమారాధనలతో అందరిలో ఐక్యత పెరుగుతుందని, ఆరోగ్యకర వాతావరణం నెలకొంటుందని అన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా.. కాంగ్రెస్ పాలన సాగుతోందని.. అందరికీ అండగా ఉంటామని అభయమిచ్చారు.

**డాక్టర్ కోటా రాంబాబు నివాసానికి..**

రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మధిర లోని కాంగ్రెస్ జిల్లా నేత డాక్టర్ కోటా రాంబాబు నివాసానికి వెళ్లారు. అక్కడ తేనీటి విందు స్వీకరించి.. కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో..మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, కొప్పుల చంద్రశేఖర్, రెడ్డి సంఘం బాధ్యులు ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, శీలం వెంకట రెడ్డి, బ్రహ్మారెడ్డి, నాగిరెడ్డి, నాయకులు అనంతరెడ్డి, ఉమ్మినేని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మున్నూరు కాపులు సంఘటితంగా ముందుకు సాగాలి

- **ఆర్జేసి కృష్ణ**

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

మున్నూరు కాపులు సమస్యల పరిష్కారం కోసం సంఘటితం గా ముందుకు సాగాలని ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండాల కృష్ణ సూచించారు. ఆదివారం మధిర మున్నూరు కాపు కులస్థుల వన సమారాధన కార్యక్రమం లో మాజీ ఎం.ఎల్.ఏ.సామినేని ఉదయభాను, కృష్ణ అతిదులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్తులు సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. మున్నూరు కాపు కులస్తులు బీసీ కులాల వారిని కూడా కలుపుకొని కులస్తుల అభివృద్ధి కి పాటుపడాలని అన్నారు.సామాజికంగా ఎదిగేందుకు రాజకీయంగా రాణించాలని సూచించారు. దీనికోసం రానున్న పంచాయతీ ఎన్నికల్లో మున్నూరు కాపు కులస్థుల ను గెలిపించుకోవాలని పేర్కొన్నారు. సమస్యలతో వచ్చే కులస్తులకు అండగా నిలవాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ చైతన్యం పెంపొందించుకుని అదేవిధంగా ఎదురయ్యే అసమానతలను ఎదురించి ముందడుగు వేయాలని అన్నారు. కులబాందవులకు తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్ల వేళలా సిద్ధంగా ఉంటానని చెప్పారు. అనంతరం కృష్ణ ను ఘనం గా సన్మానించారు.



# మెట్రోరైల్ ను మియాపూర్ నుండి ఇస్నాపూర్ వరకు విస్తరించాలి

- **మెట్రోరైల్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సత్తన్న**
- **కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి, ఎం.పి. రఘునందన్ రావులకు వినతిపత్రం అందజేత**

**పటాన్ చేరు,తెలంగాణ ముచ్చట్లు:**



మెట్రోరైల్ ను మియాపూర్ నుండి పటాన్ చెరు మీదుగా ఇస్నాపూర్ వరకు విస్తరించాలని మెట్రోరైల్ సాధన సమితి అధ్యక్షులు మాజీ ఎంఎల్ఏ కే. సత్యనారాయణ మరియు సభ్యుల అధ్వర్యంలో కేంద్రబొగ్గు గనుల శాఖా మంత్రివర్యులు కిషన్ రెడ్డి ,మెదక్ ఎంపీ రఘునందన్ రావు లకు వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వం ఇస్నాపూర్ వరకు మెట్రో రైలు ను విస్తరించాలని ప్రతిపాదించిందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీ.వో లో పటాన్ చెరు వరకు మాత్రమే ప్రతిపాదించిందని , సంగారెడ్డి జిల్లాకు లాభం జరగాలంటే పారిశ్రామిక వాడ ఇస్నాపూర్ పూర్ వరకు మెట్రో ను పొడగించాల్సిందే అని మెట్రోరైల్ సాధన సమితి సభ్యులు డిమాండ్ చేశారు.ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించేవిధంగా చొరవ తీసుకోవాలని కేంద్ర మంత్రి వర్యులను కిషన్ రెడ్డి, మెదక్ ఎంపీ రఘురందన్ రావు ని కోరడం జరిగిందని వారు సానుకూలంగా స్పందించినట్టు మెట్రోరైల్ సాధన సమితి సభ్యులు రుద్రారం శంకర్ , అబ్దుల్ బాసిత్, ఈర్ల రాజు ముదిరాజ్, మెట్టు శ్రీధర్, పన్యాల శ్రీనివాస్ రెడ్డి ప్రకటనలో తెలపారు.

# గూగుల్ మ్యాప్‌స్‌ను నమ్మి ముగ్గురు మృతి

**ఉత్తరప్రదేశ్, తెలంగాణ ముచ్చట్లు:**

గూగుల్ మ్యాప్‌స్‌ను అనుసరించి వెళ్లడంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోవడం కలకలం రేపుతోంది. నావిగేషన్ మ్యాప్ తప్పుగా చూపించడం వల్ల నిర్మాణంలో ఉన్న వంతెన పైనుంచి కారు కిందపడిపోయింది. దీంతో అందులో ప్రయాణించిన ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. ఉత్తరప్రదేశ్‌లోని బరేలీ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఇక వివరాల్లోకి వెళ్తే.. ముగ్గురు వ్యక్తులు బరేలీ నుంచి బదౌన్ జిల్లాలోని డేటాగంజ్‌కు కారులో ప్రయాణిస్తున్నారు.

ఉదయం 10 గంటల సమయంలో ఖల్పూర్‌దతాగంజ్ రహదారిపై ఆ కారు వేగంగా ప్రయాణించింది. వాళ్లు గూగుల్ మ్యాప్‌స్‌ను అనుసరిస్తూ వెళ్తున్నారు. అయితే నావిగేషన్ పొరపాటు వల్ల నిర్మాణంలో ఉన్న వంతెనపైకి ఆ కారు దూసుకెళ్లింది. దీంతో బ్రిడ్జిపై నుంచి ఆ కారు రమగంగా నదిలో పడిపోయింది. చివరికి ఆ కారులో ఉన్న ముగ్గురు వ్యక్తులు మరణించారు. సమాచారం మేరకు ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను బయటకు తీశారు.

అనంతరం పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కొన్ని నెలల క్రితం భారీగా వచ్చిన వరదల వల్ల నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి ముందు భాగం నదిలో కూలిపోయిందని పోలీసులు తెలిపారు. దీని గురించి జీపీఎస్‌లో ఎలాంటి మార్పులు చేయకపోవడం వల్ల మ్యాప్‌లో తప్పుగా చూపించిందన్నారు. అలాగే బ్రిడ్జి ప్రవేశం వద్ద ఎలాంటీ సూచనలు, హెచ్చరికలు ఏర్పాటు చేయకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పేర్కొన్నారు. ఇదిలాఉండగా.. ఈ మధ్యకాలంలో గూగుల్ మ్యాప్‌స్‌ను నమ్మి తప్పుడు మార్గం వైపు వెళ్లిన ఘటనలు చాలానే జరిగాయి. నదులు, చెరువులోకి కార్లు దూసుకెళ్లిన సందర్భాలు కూడా ఉన్నాయి.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
తెలుగు దిన పత్రిక
www.telanganamuchatlu.in



# యాదవ కురుమల ఐక్యత ద్వారానే రాజ్యాధికారం సిద్ధిస్తుంది

- యాదవ వన సమారాధన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ భీర్ల ఐలయ్య

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**




యాదవ, కురుమల ఐక్యత ద్వారానే రాజ్యాధికారం సిద్ధిస్తుందని, కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా గొల్ల కురుమలు నిలిచారని బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి మరియు ఖమ్మం జిల్లా నుండి మేకల మల్లిబాబు యాదవ్ కు కార్పొరేషన్ చైర్మన్ ఇవ్వాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. మరియు రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో గొల్ల కురుమలకు ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, అఖిలభారత జిల్లా యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి రమేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం యాదవ కురుమల వనసమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. వేలాదిమంది గొల్ల కురుమ సోదర సోదరీమణులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీర్ల ఐలయ్య మరియు వక్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా గలిగిన గొల్ల కురుమలకు రాజకీయంగా ప్రాతినిధ్యం కలగడం లేదని, ఎంతో ఘన చరిత్ర కలిగిన కురుమ యాదవులను నిర్లక్ష్యం చేస్తే గత ప్రభుత్వానికి జరిగిన గతే పడుతుందని, అతి తక్కువజనాభా కలిగినఅగ్రవర్ణాల వారుపదవులు అనుభవిస్తున్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లో తమకు ప్రాతినిధ్యం కలిగించాలని ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల్లో యాదవులు దేశ రాజకీయాల్ని ప్రభావితం చేస్తున్నారని ఇక్కడ అంతకంటే ఎక్కువ జనాభా ఉన్నప్పటికీ మనం ప్రభావితం చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క గొల్ల కురుమ పార్టీలకతీతంగా, రాజకీయాలకి తీతంగా ఐక్యంగా ఉండి మన హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొమురెల్లి మల్లన్న దేవస్థానం మాజీ చైర్మన్ సంపత్,సంగెం రెడ్డి సుందర్ రాజు, గొర్ల యశ్వంత్ యాదవ్, పుచ్చకాయల వీరభద్రం దుబాకుల శ్రీనివాస్,దుబాకుల వెంకటేశ్వర్లు, లోడిగ వెంకన్న, గంగదేవుల లోకేష్,వాక దాని పుల్లారావు, పుచ్చకాయల వెంకటేశ్వర్లు, తెల్లబోయిన రమణ, బమ్మిడి శ్రీనివాస్, బండారు ప్రభాకర్, సత్తి వెంకన్న, పొదిల సతీష్,కనక బండి విజయలక్ష్మి, ఎనుముల రుక్మిణి,కృష్ణవేణి, గుమ్మ సైదులు మరియు తదితరులు ముఖ్యులు పాల్గొన్నారు

# చలి కాలం.. జర భద్రం..!!

- అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు
- రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై వైరస్ దాడి
- పెరుగుతున్న న్యుమోనియా, అస్తమా కేసులు

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**



చల్లటి వాతావరణంతో జలుబు, దగ్గు, గొంతునొప్పి, ఫ్లూ జ్వరం, ఆయాసం, స్వైన్‌ఫ్లూ కేసులు పెరుగుతున్నాయి. అస్తమా, సీవోపీడీ (క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డీసీజ్), అలర్జీ, న్యుమోనియా తదితర శ్వాసకోశ వ్యాధుల ముప్పు పొంచి ఉంది. శ్వాసకోశ వ్యాధులతో రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై వైరస్ త్వరగా దాడి చేస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఛెస్ట్, ఉస్మానియా, గాంధీ, ఫీవర్ ఆస్పత్రుల ఓపీ విభాగానికి వచ్చే రోగుల్లో సీజన్‌కు సంబంధించిన కేసులు పెరుగుతున్నాయి.

### తేమ శాతం

వాతావరణ మార్పులతో చల్లటి గాలులకు శరీరం తెల్లగా పొడిబారినట్లు మారిపోతోంది. పెదవులు పగిలిపోయి, ముఖం కాంతి హీనంగా మారుతోంది. అరికాళ్లు పగుళ్లు ఏర్పడుతున్నాయి. శరీరంలో తేమ శాతం తగ్గడంతో చర్మ రక్షణ శక్తి తగ్గి దురదలు వస్తాయంటున్నారు. ముఖంపై పొడిబారిపోవడం వల్ల పగుళ్లు వస్తాయని వైద్యులు వివరించారు. చేతులపై పగుల మాదిరిగా తెల్లటి గీతలు వస్తాయంటున్నారు. ఈ తరహా సమస్యలు మధుమేహం రోగులకు వస్తే ఇబ్బందులుంటాయని, ఇన్‌ఫెక్షన్ పెరుగుతుందని పేర్కొంటున్నారు.

### దగ్గు, ఆయాసం

వాతావరణం చల్లగా ఉండడడంతో ప్రజలు 'సీవియర్ అలర్జీ బ్రాంకైటిస్' బారినపడుతున్నారు. వాతావరణం మార్పుతో వైరస్ శక్తివంతం కావడంతో ప్రజలపై దాడి చేస్తోంది. దీంతో దగ్గు, ఆయాసం, గాలి పీల్చుకోవడం వంటి సమస్యలతో బాధపడే వారి సంఖ్య బాగా పెరిగింది. ఐదారు రోజుల్లో తగ్గే జబ్బు, అలర్జీలు ప్రస్తుతం వారం నుంచి రెండు వారాలు ఉంటున్నాయని వైద్యులు తెలిపారు. న్యుమోనియా, అస్తమా వంటి జబ్బులు కూడా పెరిగాయంటున్నారు.

### అస్తమా ఉంటే అవస్థే

అస్తమా, న్యుమోనియా, సీవోపీడీ, గుండె వ్యాధులతో బాధపడే వారికి చలికాలం కష్టమేనని వైద్యులు అంటున్నారు. చల్లటి ప్రదేశంలో తిరిగినా, చల్లటి ఆహారం తీసుకున్నా, ఏసీ గదుల్లో ఉన్నా అస్తమా సమస్య పెరుగుతుంది. చలికాలంలో దగ్గు, జలుబు వంటి సమస్యలు వస్తే అస్తమా, న్యుమోనియా రోగులకు మరింత అసౌకర్యంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అస్తమా, న్యుమోనియాతో బాధపడేవారు మందులు వాడకపోతే సమస్య తీవ్రంగా మారే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

### నీరు వేడిచేసి తాగాలి

శ్వాసకోశ, చెవి, ముక్కు, గొంతు సమస్యలున్నవారు చలికాలంలో జాగ్రత్తగా ఉండాలి. నీరు వేడిచేసి వడపోసుకుని తాగాలి. వెచ్చని దుస్తులు ధరించాలి. శరీరం పూర్తిగా కవర్ అయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి. చల్లటి పానీయాలు, ఐస్‌క్రీమ్‌లు తీసుకోవద్దు. గొంతునొప్పి ఉన్న వారు ప్రతిరోజూ రెండుసార్లు వేడి చేసిన నీటిలో కొంచెం ఉప్పు వేసి వాటిని పుక్కిలించి ఉమ్మి వేయాలి. ఐదారుసార్లు చేయాలి. ఇలా ఉదయం సాయంత్రం చేస్తే గొంతు నొప్పి తగ్గే అవకాశముంది. ఫ్రిజ్‌లో పెట్టిన నీరు తాగొద్దు. వేడి ఆహారం తీసుకోవాలి. ఈఎన్‌టీ సమస్యలున్న వారు వైద్యులను సంప్రదించి వారి సలహాలు పాటించాలి.

### గుండె జబ్బు బాధితులు జాగ్రత్తగా ఉండాలి

చలికాలంలో గుండె జబ్బులు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి. బ్లాక్స్, కొలెస్ట్రాల్ ఉన్న వారిలో రక్తనాళాల్లో పగుళ్లు ఏర్పడే అవకాశం ఉండడంతో గుండె వైఫల్యం చెందే ముప్పు ఉంటుంది. కొన్నిసార్లు ఇన్‌ఫెక్షన్ల వల్ల కూడా రక్తనాళాలు రప్చర్ అవుతుంటాయి. చలి ఎక్కువగా ఉంటే వాకింగ్ చేయొద్దు. అధిక బరువు, అస్తమా, గుండె జబ్బులున్న వారు వాకింగ్ విషయంలో అప్రమత్తంగా ఉండాలి. చలికాలంలో స్మోకింగ్ చేయడం మానివేయాలి. స్మోకింగ్, విషపదార్థాల వల్ల ముప్పు ఏర్పడుతుంది. ఆల్కహాల్ తీసుకుంటే గుండె సమస్యలు వస్తాయి. గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీ బాధితులు అప్రమత్తంగా ఉండాలి. మధుమేహ రోగులు చల్లటి ప్రదేశంలో పడుకోవద్దు. పొగమంచు బారిన పడకుండా ఉండడానికి మాస్కులు ధరించాలి. గోరు వెచ్చటి నీటితో స్నానం చేయాలి. చలిగాలి ఉన్న సమయంలో వృద్ధులు బయట తిరగొద్దు.

**- డాక్టర్ గోపీకృష్ణ రాయిడి, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు, యశోద ఆస్పత్రి**



# మహా సీఎంగా ఎవరూ ఊహించని వ్యక్తి..

**మహారాష్ట్ర,తెలంగాణ ముచ్చట్లు:**

మహారాష్ట్రలో 230 సీట్లలో భారీ విజయంతో అధికారంలోకి వచ్చిన మహాయుతి కూటమి నుంచి సీఎం ఎవరు అవుతారు? అన్న చర్చ ఇప్పుడు దేశ వ్యాప్తంగా చర్చ సాగుతోంది. 132 సీట్లలో బీజేపీ విజయం సాధించి అతిపెద్ద పార్టీగా నిలిచింది. కానీ మహారాష్ట్రలో మేజిక్ ఫిగర్ 145. దీంతో ఆ పార్టీ సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం లేదు. కూటమిలోని మూడు ప్రధాన పార్టీల నేతలు ఫడ్నవీస్, ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవర్ ముగ్గురు సీఎం కుర్చీపై ఆశ పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఇందులో శిందే ప్రస్తుత సీఎం కాగా.. ఫడ్నవీస్ మాజీ సీఎం, ఇప్పుడు డిప్యూటీ సీఎం. కూటమి గెలుపులో షిండే, ఫడ్నవీస్ కీలక పాత్ర పోషించారు. దీంతో వీరిద్దరి మధ్య పోటీ ప్రధానంగా ఉందన్న చర్చ సాగుతోంది.అయితే.. బీజేపీ హైకమాండ్ ఆలోచన ఏంటన్న చర్చ ఇప్పుడు జోరుగా సాగుతోంది. ఆర్ఎస్ఎస్ మాత్రం ఫడ్నవీస్ సీఎం కావాలని తీవ్ర ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోంది. అయితే.. బీజేపీ హైకమాండ్ మాత్రం అందుకు భిన్నంగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఫడ్నవీస్ ను కేంద్ర ప్రభుత్వంలోకి తీసుకోవాలని ఆ పార్టీ హైకమాండ్ ఇప్పటికే డిసైడ్ అయ్యిందన్న ప్రచారం సాగుతోంది. ఎవరూ ఊహించని కొత్త నేతను రాష్ట్రంలో తెరపైకి తెచ్చే అవకాశం ఉందన్న ప్రచారం సాగుతోంది. అంటే మధ్య ప్రదేశ్ ఫార్ములాను బీజేపీ ఫాలో అవుతుందన్న చర్చ సాగుతోంది.

**మరికొన్ని రోజులు షిండేనే..?**

అయితే.. షిండే ఇప్పటికప్పుడే సీఎం పదవి నుంచి తప్పించకపోవచ్చని, కొన్నాళ్ల పాటు ఆయనను కొనసాగించవ్చన్న ప్రచారం సాగుతోంది. స్థానిక ఎన్నికలు, మరాఠా రిజర్వేషన్లపై న్యాయస్థానం నిర్ణయం వచ్చే వరకు ఆయననే సీఎంగా ఉంచాలన్నది బీజేపీ హైకమాండ్ ఆలోచనగా తెలుస్తోంది. ఆ తర్వాత బీజేపీ నుంచి ఎవరూ ఊహించని కొత్త వ్యక్తి సీఎం అవుతారన్న ఊహాగానాలు సాగుతున్నాయి.అయితే.. 2014లో అధికారంలోకి వచ్చిన సమయంలో దేవేంద్ర ఫడ్నవీస్‌తో పాటు వినోద్ తావ్డే, పంకజ, ఏక్‌నాథ్ ఖడ్సే ముండే తదితరులు సీఎం రేసులో ఉన్నారు. అయితే మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఖడ్సే శరద్ పవార్ నేతృత్వంలోని NCPలో ఉన్నారు. దీంతో పంకజ ముండేకు మహిళా కోటాలో ఛాన్స్ వచ్చే అవకాశం ఉందన్న ప్రచారం సాగుతోంది. అయితే.. లోక్ సభ ఎన్నికల్లో ఓటమి పాలవ్వడం ఆమెకు అడ్డంకిగా మారే అవకాశం ఉంది. ఫడ్నవీస్ ను కాదంటే ఎవరూ ఊహించని మరో కొత్త పేరు తెరపైకి వస్తుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.



# జగన్ పై లోకేష్ సంచలన ట్వీట

**తెలంగాణ ముచ్చట్లు:**

సీఎం చంద్రబాబును టార్గెట్ చేస్తూ మాజీ సీఎం జగన్ వేసిన ఆరు ప్రశ్నలకు మంత్రి లోకేష్ కౌంటర్ ఇచ్చారు. చిన్న పిల్లల చిక్కీ డబ్బులు సైతం ఎగ్గొట్టిన సుప్పుని తాను సుద్ధపూసని అనడం విచిత్రంగా ఉందని సెటైర్లు వేశారు. గుడ్లు, చిక్కీలు మొదలుకొని ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల వరకూ మీరు నానెత్తిన పెట్టి పోయిన బకాయిలు అక్షరాలా రూ. 6,500 కోట్లు జగన్ అని అన్నారు. ఫీజు మొత్తం కడతానని చేతులెత్తేసిన చెత్త పాలన మీది అని ఫైర్ అయ్యారు. ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని మార్చి విద్యార్థుల భవిష్యత్తుతో ఫుట్ బాల్ ఆడుకుంది మీరు అని నిప్పులు చెరిగారు.

**ప్రతిపక్షంలోకి రాగానే విలువలు...**

లోకేష్ ట్విట్టర్ లో..." అధికారంలో ఉన్నప్పుడు బాధ్యతారాహిత్యంగా ఉండి ప్రతిపక్షంలోకి రాగానే విలువలు వల్లించడం మీకే చెల్లింది సుప్పిని జగన్. విద్యాదీవెన, వసతి దీవెన పేరుతో రూ.3500 కోట్లు బకాయిలు పెట్టి మోసం చేసిన కారణంగానే సర్టిఫికెట్లు రాక లక్షలమంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది. నేను యువగళం పాదయాత్ర చేసేటప్పుడే మీ నిర్వాకాన్ని విద్యార్థులు నా దృష్టికి తెచ్చారు. వారికి ఇచ్చిన హామీ మేరకు ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకొని సమస్య పరిష్కరించాం. గత ప్రభుత్వ బకాయిలను విడతలవారీగా చెల్లిస్తామని, విద్యార్థుల సర్టిఫికెట్లను తక్షణమే అందజేయాల్సిందిగా కళాశాలలను ఆదేశించాం. ఇకపై ఫీజు రీఎంబర్స్ మెంట్ సొమ్మును నేరుగా కళాశాలలకు చెల్లించేలా ఇటీవలే నిర్ణయం కూడా తీసుకున్నాం. అర్ధరాత్రి ఆత్మలతో మాట్లాడి ఉదయం నిర్ణయాలు తీసుకుని గత ఐదేళ్లలో విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారు. మీ అనాలోచిత, అవినీతి విధానాల కారణంగా గత ఐదేళ్లలో రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లలో 4 లక్షలమంది విద్యార్థులు తగ్గిపోయిన విషయం వాస్తవం కాదా? ఉపాధ్యాయులు, విద్యార్థులను సిద్ధం చెయ్యకుండానే సిబిఎస్ఈ పరీక్షా విధానం తీసుకొచ్చారు. మేం అధికారంలోకి వచ్చాక సిబిఎస్ఈ పరీక్షా విధానంలో నిర్వహించిన పరీక్షల్లో 90శాతం మంది ఫెయిలయ్యారు. నీ నిర్ణయాలు బ్లైండ్‌గా ఫాలో అయితే ఆ పిల్లలు అంతా బోర్డు పరీక్షల్లో తప్పి డిప్రెషన్లోకి వెళ్లేవారు. ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యం పెంచకుండా, టోఫెల్, ఐబీ శిక్షణ ఇచ్చేవారు లేకపోయినా అమలు చేసామని డబ్బా కొట్టుకోవడం. ఇలా ఒక్కటేంటి విద్యా వ్యవస్థను నాశనం చేసిన పాపం మీదే జగన్ గారు.

నాడు నేడు అంటూ పబ్లిసిటీ పీక్‌కు తీసుకెళ్లారు కానీ విషయం వీక్ అని తేలింది. నా క్షేత్రస్థాయి పర్యటనల్లో కనీసం పిల్లలు కూర్చోడానికి బల్లలు, తాగునీరు, టాయ్ లెట్లు లేని పాఠశాలలు దర్శనమిస్తున్నాయి. ఇక ట్యాబులు ఇంటికి ఇవ్వడం వలన జరుగుతున్న అనర్థాలను మీరు నేరుగా తల్లితండ్రులను అడిగి తెలుకోవచ్చు. అందుకే మేము స్కూళ్లలోనే పిల్లల సామర్థ్యాన్ని అంచనా వేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం. 4.రాష్ట్రంలో గత ఐదేళ్లలో మీ వల్ల భ్రష్టు పట్టిన విద్యారంగాన్ని గాడిన పెట్టడం మా బాధ్యత. మీరు చేసిన విధ్వంసాన్ని ఒక్కొక్కటిగా సరి చేస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నాం. పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలను మెరుగుపర్చేందుకు ఖాళీగా ఉన్న 16,347 టీచర్ పోస్టులను మెగా డిఎస్సీతో భర్తీచేసే ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించాం. విద్యార్థులు, తల్లిదండ్రులకు ఇబ్బంది లేకుండా విద్యాదీవెన, వసతిదీవెన స్థానంలో పాత ఫీజు రీఎంబర్స్ మెంట్ పథకాన్ని అమలు చేసి తీరుతాం.లేనిది ఉన్నట్లు, ఉన్నది లేనట్లు భ్రమింపజేసే కనికట్టు విద్యలో మాస్టర్స్ చేసిన మీకు విద్యారంగంలో మేం చేస్తున్న మంచిపనులు కన్పించకపోవచ్చు. ఎవరేమనుకున్నా రాబోయే ఐదేళ్లలో ఏపీ విద్యారంగాన్ని దేశానికే తలమానికంగా తీర్చిదిద్దాలని చంద్రబాబుగారి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం సంకల్పించింది. మీలాంటి మారీచులు ఎంత తప్పుడు ప్రచారం చేసినా విద్యారంగ సంస్కరణల విషయంలో మా అడుగు ముందుకే!." అని జగన్ కు కౌంటర్ ఇచ్చారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
www.telanganamuchatlu.in
సోమవారం 25 –11–2024 వరంగల్




# సీనియర్.. జూనియర్లతో మీనాక్షి ఆట!

మీనాక్షి చౌదరి ఫుల్ స్వింగ్ లో ఉన్న సంగతి తెలిసిందే. సక్సెస్ లు మీద సక్సెస్ లు కొట్టుకుంటూ దూసుకు పోతుంది. 2024లో ఆరు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాగా, వాటిలో మూడు చిత్రాలు బ్లాక్ బస్టర్ అయ్యాయి. గోట్, మట్కా, మెకానిక్ రాకీ లాంటి సినిమాలు మాత్రం అంచానలు అందుకోవడంలో విఫలమయ్యాయి. అయినా వైఫల్యాలు ఏవీ ఆమె కెరీర్ కి బ్రేక్ వేయలేదు. వాటి ఫటితాలతో సంబంధం లేకుండా కొత్త ఛాన్సులు అందుకుంటుంది.ప్రస్తుతం అమ్మడు సీనియర్ హీరోలు..జూనియర్ హీరోలు అందరితోనూ కలిసి నటిస్తుంది. మెగాస్టార్ చిరంజీవి నటిస్తోన్న `విశ్వంభర`లో ఓ కీలక పాత్ర పోషిస్తుంది. అలాగే విక్టరీ వెంకటేష్ సరసన `సంక్రాంతికి వస్తున్నాం`లో నటిస్తోంది. బాలకృష్ణ 110వ చిత్రంలోనూ ఎంపికయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇలా ముగ్గురు సీనియర్లను దాదాపు కవర్ చేసినట్లే. ఇక మిగిలింది కింగ్ నాగార్జున ఒక్కరే. అమ్మడు దూకుడు చూసి ఏ క్షణమైనా నాగ్ పిలిచి అవకాశం ఇచ్చే ఛాన్స్ ఉంది.ఇక యంగ్ హీరోల గురించైతే చెప్పాల్సిన పనిలేదు. వరుస విజయాలు దక్కించుకోవడంతో యంగ్ హీరోలకు లక్కీ హీరోయిన్ గా మారిపోతుంది. నాగచైతన్య -కార్తీక్ దండు చిత్రంలో మీనాక్షినే హీరోయిన్ గా అనుకుంటున్నారు. అలాగే నేచురల్ స్టార్ నాని, శర్వానంద్, నితిన్ సహా చాలా టైర్-2 హీరోలంతా మీనాక్షిని తమ తదుపరి సినిమాల్లో భాగం చేయాలని ఆసక్తి చూపిస్తున్నారు. నేచురల్ పెర్ఫార్మర్ గా మంచి పేరును కెరీర్ ఆరంభంలోనే సంపాదించింది. ఆమెలోని ట్యాలెంట్ ని త్రివిక్రమ్ ముందే పసిగట్టాడు. మీనాక్షి తొలి సినిమా రిలీజ్ సమయంలో ఆమె భవిష్యత్ ని ఊహించి చెప్పాడు. అగ్ర హీరోయిన్ గా ఎదుగుతుందని ముందే జోస్యం చెప్పారు. ఆయన చెప్పినట్లే చాలా వేగంగానే స్టార్ లీగ్ లో స్థానం సంపాదించింది. అందుకే తెలుగుతో పాటు తమిళ్ లోనూ అవకాశాలు అందుకుంటోంది.



# పుష్ప 2 మొదటి రోజు తమిళనాడులో 3500 షోలు

పాట్నాలో ఉరుములు మెరుపులతో కూడిన ఘన స్వాగతం లభించిన తర్వాత అల్లు అర్జున్ `పుష్ప: ది రూల్` బృందం ఈ చిత్రాన్ని ప్రమోట్ చేయడానికి చెన్నైకి వెళ్లింది.పాట్నాలో ఉరుములు మెరుపులతో కూడిన ఘన స్వాగతం లభించిన తర్వాత అల్లు అర్జున్ `పుష్ప: ది రూల్` బృందం ఈ చిత్రాన్ని ప్రమోట్ చేయడానికి చెన్నైకి వెళ్లింది. సాయి రామ్ ఇంజినీరింగ్ కాలేజీలో లియో ముత్తు ఇండోర్ స్టేడియంలో ఈ సాయంత్రం మెగా ఈవెంట్ కోసం అల్లు అర్జున్, రష్మిక మందన్న, శ్రీలీల వంటి తారలు అటెండయ్యారు. ఈ వేడుకలో శ్రీలీల స్పెషల్ సాంగ్ `కిస్సిక్`ను విడుదల చేయనున్నారు.పాట్నా ఈవెంట్‌లో ట్రైలర్ ని విడుదల చేయగా అద్భుత స్పందన వచ్చింది. ఇప్పుడు చెన్నై ఈవెంట్ కి కిస్సిక్ ప్రత్యేక ఆకర్షణ కానుంది. తర్వాత నవంబర్ 25న కొచ్చిలో పుష్ప 2ని ప్రమోట్ చేయాలని టీమ్ ప్లాన్ చేసింది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రం మూడేళ్ల నిరీక్షణ ఫలించి చివరికి డిసెంబర్ 5న విడుదల కానుంది. పుష్ప 2 కోసం చెన్నై ఈవెంట్‌లో బన్ని, రష్మిక మందన్న ఇతర చిత్రబృంద సభ్యులు అటెండయ్యారు.ఆసక్తికరంగా నిర్మాత అర్చన కల్పతికి చెందిన AGS ఎంటర్‌టైన్‌మెంట్ తమిళనాడులో పుష్ప 2ని పంపిణీ చేయనుంది. చెన్నై ఈవెంట్‌లో అర్చన కల్పతి మాట్లాడుతూ, ``ఈ చిత్రాన్ని దాదాపు 800 స్క్రీన్‌లలో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నాము. మొదటి రోజు తమిళనాడులో 3,500 షోలు వేయడానికి ప్లాన్ చేస్తున్నాము. దళపతి విజయ్ నటించిన GOAT బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. పుష్ప కూడా అంతటి విజయం సాధిస్తుందని ఆశిస్తున్నాము`` అన్నారు. పుష్ప 2 చెన్నై ఈవెంట్ కి అల్లు అర్జున్ గ్రాండ్ ఎంట్రీ ఇవ్వగా, అభిమానుల నుంచి ఘన స్వాగతం లభించింది. బన్ని వేదిక వద్ద పూర్తిగా నలుపు రంగు దుస్తులలో కనిపించాడు. రష్మిక మందన్న వేదిక వద్ద సందడి చేసారు.



# సెంచరీ చేసిన విరాట్ కోహ్లీ..

బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో భాగంగా పెర్త్ వేదికగా జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియాకు టీమిండియా 534 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. 172/0తో మూడో రోజు ఆటను కొనసాగించిన భారత్.. రెండో ఇన్నింగ్స్‌ను 487/6 స్కోర్ వద్ద డిక్లేర్ చేసింది. యశస్వి జైస్వాల్ 161 పరుగులతో దంచికొట్టగా.. విరాట్ కోహ్లీ కూడా సెంచరీతో ఆకట్టుకున్నాడు. 143 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లు కొట్టి విశ్వరూపం చూపించాడు. ఇక కేఎల్ రాహుల్ 77 పరుగులు చేశాడు. నితీశ్ రెడ్డి 27 బంతుల్లో 38 పరుగులు చేశాడు.

ఇక ఆసీస్ బౌలర్లలో చూసుకుంటే నాథన్ లైయన్ రెండు, స్టార్క్, కమిన్స్, హేజిల్‌వుడ్, మిచెల్ మార్ష్ ఒక్కో వికెట్ తీశారు. కోహ్లీ 16 నెలల తర్వాత టెస్టుల్లో సెంచరీ చేయడం విశేషం. ఆస్ట్రేలియాలో అడిన మ్యాచుల్లో కోహ్లీకి ఇది ఏడో సెంచరీ. దీంతో కంగారుల గడ్డపై ఎక్కువ సెంచరీలు చేసిన ఇండియన్ ప్లేయర్‌గా విరాట్ కోహ్లీ విరాట్ కోహ్లీ రికార్డు సృష్టించాడు. ఇప్పటిదాక సచిన్ తెందుల్కర్ 6 సెంచరీలు చేసిన రికార్డు ఉండగా.. దాన్ని తాజాగా కోహ్లీ బ్రేక్ చేశాడు.

# ఐపీఎల్ మెగా వేలం..

## ఎవరు ఎంతకు అమ్ముడయ్యారంటే...!

**సౌదీ అరేబియాలోని జెడ్డాలో ఐపీఎల్ వేలం రిషబ్ పంత్ కు రికార్డు ధర (రూ.27 కోట్లు) ఆసక్తికర కొనుగోళ్లు జరిపిన సన్ రైజర్స్**



రిషబ్ పంత్ రూ.27 కోట్లు (లక్నో సూపర్ జెయింట్స్)



శ్రేయాస్ అయ్యర్ - రూ.26.75 కోట్లు (పంజాబ్ కింగ్స్)

తెలంగాణ ముచ్చట్లు,

వెంకటేశ్ అయ్యర్- రూ.23.75 కోట్లు (కేకేఆర్)
యజువేంద్ర చహల్- రూ.18 కోట్లు (పంజాబ్ కింగ్స్)
జోస్ బట్లర్- రూ.15.75 కోట్లు (గుజరాత్ టైటాన్స్)
కేఎల్ రాహుల్- రూ.14 కోట్లు (ఢిల్లీ క్యాపిటల్స్)
జోష్ హేజిల్ వుడ్- రూ.12.50 కోట్లు (ఆర్సీబీ)
జోఫ్రా ఆర్చర్- రూ.12.50 కోట్లు (రాజస్థాన్ రాయల్స్)
ట్రెంట్ బౌల్ట్- రూ.12.50 కోట్లు (ముంబయి ఇండియన్స్)
మహ్మద్ సిరాజ్- రూ.12,25 కోట్లు (గుజరాత్ టైటాన్స్)
మిచెల్ స్టార్క్- రూ.11.75 కోట్లు (ఢిల్లీ క్యాపిటల్స్)
ఫిల్ సాల్ట్- రూ.11.50 కోట్లు (ఆర్సీబీ)
ఇషాన్ కిషన్- రూ.11.25 కోట్లు (సన్ రైజర్స్ హైదరాబాద్)
జితేశ్ శర్మ- రూ.11 కోట్లు (ఆర్సీబీ)
మార్కస్ స్టొయినిస్- రూ.11 కోట్లు (పంజాబ్ కింగ్స్)
కగిసో రబాడా- రూ.10.75 కోట్లు (గుజరాత్ టైటాన్స్)
టి.నటరాజన్- రూ.10.75 కోట్లు (ఢిల్లీ క్యాపిటల్స్)
మహ్మద్ షమీ- రూ.10 కోట్లు (సన్ రైజర్స్ హైదరాబాద్)
నూర్ అహ్మద్- రూ.10 కోట్లు (చెన్నై సూపర్ కింగ్స్)
హర్షల్ పటేల్- రూ.8 కోట్లు (సన్ రైజర్స్ హైదరాబాద్)
రాహుల్ చహర్- రూ.3.2 కోట్లు (సన్ రైజర్స్ హైదరాబాద్)
అభినవ్ మనోహర్- రూ.3.2 కోట్లు (సన్ రైజర్స్ హైదరాబాద్)
ఆడమ్ జంపా- రూ.2.4 కోట్లు (సన్ రైజర్స్ హైదరాబాద్)
రవిచంద్రన్ అశ్విన్- రూ.9.75 కోట్లు (చెన్నై సూపర్ కింగ్స్)

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY BOLLEPAKA RAJESH,PRINTED AT AMULYA PUBLICATIONS & PRINTERS GRAPHICS,H-NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA,DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.“PUBLISHED AT H.NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA, DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.EDITOR : BOLLEPAKA RAJESH,RNI: TELTEL/2023/88710,“CELL:9493669669, MAIL ID:telanganamuchatlu.in@gmail.com,Website:telanganamuchatlu.in